

అభినవసరస్వతి.

సంపుట ౮ { జానవారు. రాక్షస సం॥ పుష్య మాఘమాసము } సంచి

కృతివిమర్శము.

జ్యోతిష్ఫలచర్చ — ఇది సుదర్శినీపత్రికాధిపతులగు క శివశంకరకవిగారిచే వ్రాయఁబడిన యొకవచనగ్రంథము. దీనిం గ గ్రంథకర్త నాస్తికుఁడని కొందఱకు దోఁచినఁ దోఁపవచ్చుఁ చక్రముగఁ బరిశీలించిన భూతదయకలవాఁడనియు స్వకార్యన యొప్పుకొని సత్యాంశనిర్ధారణకై పాటుపడువాఁడనియుఁ దోఁచక వినను సత్యమునకుఁ బాటుపడువారికే యొకప్పుడు సత్యాంశమందుఁ భ్రాంతి కలుగుచుండును. భావిఫలము తెలియఁబడినంతనే భ త్కార్యములకు భంగము ఘటిల్లి సృష్టికే వైపరీత్యము కలుగునని కర్త యభిప్రాయపడెఁగాని యట్లు పొసఁగనేరదు. నలహరిశ్చంద్ర లకైనను భావిఫలము తెలియక పోవచ్చును. తెలిసినను నదృష్ట కడ్డులేక పోవచ్చును. భవిష్యత్ జ్ఞానము యలవడిన సనిష్టముల లిగించుకొందురనియు నట్లు తొలగించుకొనఁగలిగినపుడు "కాను కాలమా" యను సిద్ధాంతము మోఘముగుననియు వ్రాయుచు విషయమై యొకదినమునఁ దనకు జలగండమున్నదని మానవు దెలిసినప్పుడది తప్పించుకొన నేల ప్రయత్నింపఁడు? ప్రయత్నించి దప్పదనియుండు రేని యట్లు వారు నిర్వ్యాపారపురుషులు, తోఁచినట్లు యువారలు" నని కనుసీచముగఁ దీని చేసిరి కాని యదియు నిలువఁబడ కాదు. జలగండమున్నదని తెలిసి జాగ్రత్తపడుచున్నను మనుష్యుఁడవ నదో యొకనాఁ బావిలో దూకవలెనని బుద్ధి పొడమవచ్చును లున్నట్లైనఁ దదీయు తేని [illegible] కంటకుఁబు ము తెలివిగలిగియే యుండి తత్కాలమున కర్మస్వాతంత్ర్యముగఁ [illegible] మేర్పడ బావికురుకవచ్చును. ఇట్టివి మనయనుభవమందే కొన్ని గా చుచున్నవి భృంగిముని కాసమున దనకుఁగలుగనున్న సర్పము చావు నెఱింగి కడుజాగ్రత్తపడి దానిఁ దప్పించుకొననేరని పరీక్షిత్తు త్రముకూడ నీవిషయమున బెద్దదృష్టాంతము. కావున నిర్ణీతమైయు

లము మన మెంతజాగ్రత్తతో నున్నను దప్పదనుట కిట్టియుక్తులు పెక్కులుగనుపట్టెడి. ఈగ్రంథమున నిలాటియుక్తులచేత నేఫలశాస్త్రమందు విశ్వాసముగలజనులు చాలఁ బరిహాసింపఁబడియున్నవారు-కాని నాటకుఁ బైమాటయు యుక్తికిఁ బైయుక్తియు లేకపోలేదు. సంపూర్ణజ్ఞానముగలవారు తెలియు లేకపోవుటచే సామాన్యులు చెప్పినఫలము లొకవేళఁ దప్పిపోయినఁ బోవచ్చును గాని యంతమాత్రమున శాస్త్రమె యసత్యమన సాహసింపఁగూడదని మా తలంపు. అల్పజ్ఞులగాము చెప్పినఫలములు తప్పిపోయినపుడు "భవంతిసంభవంతిచ" యని జ్యోతిశ్శాస్త్రమునకుఁ బార్వతీశాపమున్నదని చెప్పినఁ జెప్పఁదురుగాక. అది యంత విశ్వాసార్హమైన సంగతి కాదు కావున నందుమీఁదఁ జేసిన పూర్వపక్షములకు జవాబనవసరము. వేయేల? ఒక ఫలశాస్త్రమన ర్త్యమునుటలో మాటుకు మూఢభిన్నాభిప్రాయము కాని తక్కిన యీగ్రంథమందలి జనుల మూఢవిశ్వాసాదులగుఱించువ్రాసిన యంశము లేమి యింకను పలు రాంశము లేమి సయుక్తికములుఁ జమత్కారజనకములునై యున్నయవి. మాకుం బభిన్నాభిప్రాయమును స్థిరపఱచుట కనేకము లుదాహరింపవలసియున్నను గ్రంథవిస్తరభీతిచే విరమించితిమి—



ఆంగ్లేయభాషాకోవిదులయ్యు, ఆస్తికత్వమువదలక వర్ణాశ్రమాచారనిరతులై సూత్రభాష్యాది వేదాంతశాస్త్రపఠనపురస్సరంబుగ సర్వదా తత్త్వచింతాపరులై వర్తిలుచున్న శ్రీ పింగరాజు సుబ్బారావుగారు గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టుమునిసిఫ్ పదవినుండి గుంటూరు సెషన్సుపుల్ సబ్జీపదవికిఁ బ్రమోషను చేయఁబడినందులకుఁగాను గుంటూరు న్యాయవాదులు మొదలగువారు ఫిబ్రవరి 1వ తేదిని తమయానందమును వెల్లడించుచు గుంటూరు టవున్ హైస్కూలులో నొక స్వాగతసభం గావించి యందుఁ బలుమంది యుపన్యాసములతోను బద్యములతోను సుబ్బారావుగారిని నుతించియుండిరి. వానిలో మానులభించిన శ్రీ పాటిబండసూర్యనారాయణరావుగారి యొకపద్యమును మాత్రమిం దుదాహరించుచు నిట్టిసత్ప్రవర్తనగల సబ్జీగారిని సెషన్ జడ్జీపదవికిని పంపి యాయురారోగ్యైశ్వర్యాదులొసంగుటకై పరమేశ్వరుని బ్రార్థించుచున్నవారము

సీ॥ మనసెల్ల ధర్మవర్తనమంద సతతంబు సంధించిచరయించు సజ్జనుండు
అణుమాత్ర మన్యాయమంటనిపరిశీలనము సేయు విశ్రుతన్యాయమూర్తి
హృదయవాక్కాయలందు నీశ్వరు సేవించు మహితనిశ్చలభక్తిమానసుండు
పలుల నెందఱ నవ్వఁగఁజేయఁగల యొక్క మాటాడనరని మార్దవుండు
పింగరాజాన్వయక్షీరసింధురాజు । అమలవేంకటసుబ్బరాయాభిధుండు
అనుదినప్రవర్ధిత మహాన్యాయమూర్తి । పదముతోఁ జిరజీవియై వరలుఁగాత॥

శంతనురాజచరిత్ర.

చతుర్థాశ్వాసము.

క॥ శ్రీరమణీమణి వదనాం
భోరుహమధ చంచరీక! భూకాంతావ
క్షోరుహ గతకర! కరధృత
హారాంగద వలయ! వేంకటాచల నిలయా!॥ 1

తే॥ అవధరింపుము జనమేజయక్షితీశ
వరునకిట్లనె నమ్మునివంశకరుఁడు
ముద్దుకూఁతును నీగతి బుజ్జగించి
యాదినారాయణస్వామి యరుగునంత॥ 2

తే॥ చెలువ కౌతూహలాయత్తచిత్తయగుచుఁ
బద్మమిత్రోదయముగోరు పద్మినిగతి
శంతనునిరాకగోరుచు సఖులుదాను
నాత్మ సుస్థలమునకేగి యలరియుండ॥ 3

* సూర్యోదయవర్ణన *

సీ॥ పొలయల్క లెడలి యుప్పొంగ్మలఁ బిన్నవయసుదం
పతులు ర (తీలోలు) గతులఁజిక్క
సంకేతములనుండి జారిణీజారులొం
డొరులఁ బాయుటకునై యుబ్బుదక్క
సందుగొందులఁ బోవఁజాలక యున్న త
స్కరులు పేరెము లెత్తి కరము స్రుక్క
ప్రస్థానసముచిత పాథేయములుగొని
చనుపాంథులకు మహోత్సాహమెక్క
అంబరస్థలిఁగన్పట్టె నపుడె సమయ
ఫణిఫణా భోగభాగ భాఘ్మృణిసమగ్ర
జాగ్రదకలంక రత్నరాజంబనంగ
వింతమెరపుల కిక్కయై వేగుచుక్క॥ 4

తే॥ అరుణశేఖరతయుఁ జరణాయుధత్వ
మరయఁ గాలజ్ఞతయును మాయం దెకలదు
సరిగనంచుఁ ద్విజశుద్ధిగఁ జాటుకరణిఁ
గొక్కురోకోయటంచని కోడిగూసె॥ 5

స్రగ్విణి॥ తెల్లనయ్యెన్ దగన్ దీపికాసంతతుల్
చల్లనయ్యెన్ నవస్త్రైణహారావళుల్
నల్లనయ్యెన్ మిళిందస్థితిం బద్మముల్
మెల్లనయ్యెన్ స్మరామేయమార్వీధ్వనుల్॥ 6

చం॥ జనితవియోగదుఃఖ పటుసత్వర విభ్రమ (ఘూక)దంపతీ
ఘృణు లకలంకలీల నుడిఁగెన్ (ముడిగెన్)గుహాలందుఁ జీఁకటుల్
మనసిజుఁ డధ్వగప్రకరమర్మ విభేదనమాచరించి తాఁ
గినుకదొలంగఁ గత్తి కడిగెన్ ముడిఁగెన్ నవకైరవావళుల్॥ 7

వ॥ అంత 8

సీ॥ కరమునఁ బూర్వదిక్కమలాక్షి కేళిమైఁ
బట్టిన పికిలిపూఁబంతియనఁగ
సమయవసుంధరాజాని పైఁగనుపట్టు
బటువుమీఁజిన సూర్యపటమనంగ
ఉదయభూభృచ్ఛిఖరో పరిస్థలియందుఁ
గోమరారు జేగురుకుప్పయనఁగ
గగనలక్ష్మీనాథ కనదురోంతరమున
రాజిల్లు కౌస్తుభరత్నమనఁగ
నాకసరిదుద కేళికాధ్వాక మాన
ఖేటకరివరకరసముత్క్రప్రదీప్త
చటులవిస్ఫుటహాటకాబ్జంబనంగ
భానుఁ డుదయించె ఘనతీవ్రభానుఁడగుచు 9

వ॥ అప్పుడు, శంతనుఁడు కొలువుకూటమునకువచ్చుట

సీ॥ తన కీర్తివల్లీమతల్లికి దశదిశాం
　　　　తరములు కాయమానములు గాఁగ
తన దయాసహకారవనవాటి కఖిలమా
　　　　ర్గణకోటి కలకంఠగణము గాఁగ
తన శౌర్యపద్మబాంధవునకు గర్వాంధ
　　　　పరిపంథితతి తమఃపటలి గాఁగ
తన విలాసజ్యోత్స్నకు నవవయస్స్త్రీహృ
　　　　దయములు చంద్రకాంతములు గాఁగ
తనభుజాభూరిమణిమయస్తంభమునకు
శుంభదంభోధివలయితక్షోణిరమణి
సాలభంజిక గాఁగ నిస్తంద్రవిభవ
సాంద్రుఁడై రాజ్యమేలుచు శంతనుండు 11

వ॥ కఱిమబ్బులుగుబ్బతిలు బలు పులుదిండిరాబారిదూలమ్ముల దెసమసలక మెసవుకొను నను తలంపున మిసమిసలనెసఁగు మేటికిరిటి పంచరాయిరంగులఁ దురంగలించు నచ్చంపు జిగిపచ్చికలకు వచ్చి గ్రచ్చర మూరుకొను కేళికాకురంగబాలికాపాళికలకు సద్మపద్మవహించిన చికిలిమెఱుంగునగవు తెఱంగున నెసంగు నిగనిగనిడుగరాల మగరాల తెలిచ్ఛాయలను సోయగంపుఁ బంటువెన్నెలల నిండారనిరసించు చందువాచెందోపు మొగడల వెడలి కడలికొను సాంద్రసౌరభ్యలహరికి మొందుకొని తండోపతండంబులై చనుదెంచు గండుతుమ్మెదమొత్తమ్ముల చెన్నున మిన్నలముకొన్న కాలాగురుగురు ధూపధూమస్తోమంబులం గనుంగొని యదభ్రశుభ్రేతరాభ్రవిభ్రమంబుల ససంభ్రమంబుగ నఖండతాండవంబులు సలుపు నీలమయూరవారమ్ముల విప్పుగల పింఛంబుల చొప్పు చెప్పు గొప్పకప్పు కీలుకొప్పులుగల వెలయొప్పుల కుప్పల బెడంగున నెమ్మిగులుకు పటికంపుగోడల సొంపారు మానికంపుబొమ్మల ప్రతిబింబమ్ముల డంబుమీఱు ముకురబింబంబుల విడం

బించు చంద్రకాంతపుజగతుల నారజంపుఁబలుకుల చలువలుగ్రమ్మఁ జేయు బకదారులు పొంకంబుగాఁ గనుపట్టు మణివిటంకమ్ములత్రేవలు జీవదంతపుఁబంజరమ్ములఁ గరమ్ము భరమ్ములేక తమతమపాతమ్ముల కాయతమ్ముగా భవ్యకావ్యనాటకాలంకారంబు లుపదేశించు ప్రౌఢకీరి కాశారికాసంచయమ్ములకు భయావహమ్ములుగా మార్జాలనేత్రమ్ములఁబోలు వైడూర్యమ్ములఁజూపట్టు కవాటమ్ములుగల కొలువుకూటమ్మునకేతెంచి పొడువుకెంపుసొంపుసంపాదింపంజాలు ప్రాగెంపురాచెక్కడంపుసింహాసనంబున నాసీనుండై యఖండచండరుచిపిచండిలమార్తాండమండలమధ్యంబున నిండుకొలువున్న కుండలిప్రకాండగయనుతెలంగున రంగుమిగిలి చింతామణిభద్రపీఠంబున నున్నతిగన్న వెన్నునన్న చెన్ను వహించి రాజచంద్రుండుగనుక మవ్వంపు నవ్వువెన్నెలల నశేషవిద్వజ్జననేత్రోత్పలంబులకు నుత్సవంబుగల్పింపుచుఁ బ్రభుమార్తాండుండుగనుక మౌళిభాగభాగజ్జరాగప్రభాబాలాతపంబుల నిఖిలబంధుజనహృదయపద్మంబులు వికసింపంజేయుచు నేవంకసరసులు నావంకరాజహంసంబులు నేదిక్కువిబుధులునాదిక్కుగురుజనంబులు నివసించియుండ నంగ వంగ కళింగ బంగాళ కరహాట లాట సౌవీర సౌరాష్ట్ర మహారాష్ట్ర విదర్భవిదేహ నేపాళ వత్స మత్స్య కురు కుకురు సింధు గాంధార కొంకణ ప్రముఖ నిఖిల దేశాధినాథులుగొనితెచ్చిన మణి హాటక పీటికా పేటికా ధాటికా ఘోటికా శాటికా చేటికా కోటికాదులు కానుకలొసంగి నిటలతటఘటితకరపుటులై కొలిచియుండఁ బులినంబులఁబోలు శ్రోణులు నలినంబులనేలు పాణులు మధుర్ఝరంబులగేరు వాణులు మధుకరమ్ములమీఱు వేణులు గల కొందఱు మందగమనలు వెలిచామరంబులు వైవఁ జలుపావడలు నాలుగన్నులు గుబ్బచన్నులు గల కొందఱు సుందరాంగులు కర్పూరపీటికాపేటికాదులు ధరియించి తత్తద్వినియోగంబులకై వేళలరయుచుండఁ జక్కెరమోవులు కపురంపుఁ గమ్మతావులు గల కొంద ఱిందిందిరాలకలు కరాంబుజంబులఁ దంబురంబు

లె_త్తి త_త్తదుచితలయస్వరతాళమేళనంబుల నవి_స్తరంబులుగా గీతప్ర బంధంబులు విన్నవించి సభారంజనంబొనర్ప నరవిందములఁబోలు పద ములు కురువిందములనేలు రదములు గల కొండ అకలంకశశాంక ముఖు లర్ధచంద్రారాళాశీవిషకపిత్థకటకాముఖశుకతుండపల్లవపద్మకో శప్రముఖ భరతాభినయనంబు లెఱింగింపఁ "జంద్రవంశాబ్ధిసంపూర్ణచ ంద్రోదయ ! యవార్యగాంభీర్యచాతుర్యధైర్యశౌర్యవీర్యస్థైర్యసద్గుణా ణావి శేష! శేష భాషా జిగీషామనీషాధురంధర!ధరారమణీమణీరమ ణీయతపనీయమణిఘృణికమనీయ కేయూరశృంగార శుంభద్భుజార్గళవిహా ర! హారహీరనీహారకర్పూరపటీరమందారకుందారవిందారిభూరికీ_ర్తిఛ టాచ్ఛాచ్ఛచ్ఛాయాచ్ఛాదితదశదిశాంతరాళ!శంతనుక్షమాపాల ! య విజయీభవ"యనివందిమాగధబృందంబులు హృద్యానవద్యగద్య పద్యంబులఁ గైవారంబులుసేయ నిండుకొలువున్న యవసరంబున, I

శంతనుమహారాజుదగ్గఱకుఁగోయదొరలువచ్చుట.

సీ॥ ముక్కులపై నామములు నీలిచల్లడ
ములు బాహులందు డేగలును గఱకు
కోఱమీసంబులు కురువంకసిగలును
బిగువైనకాసెలు పెద్దబాములు
మొలలలోఁ దీరైన నెలవంకకత్తులు
దీర్ఘముఖౌ నీలదేహములును
వెడవెడనవ్వులు తడఁబడుమాటలు
నెత్తినికాంతిఁ జెన్నె సఁగుగ్రుడ్లు

గీ॥ భుజములను విండ్లమ్ములపొదులు గలిగి
పెంపుమీఱుచు దిక్కువీక్షింపు చలర
నుర్వీపాలక దేవేంద్రుఁడున్న పెద్ద
కొలువుకేతెంచి రప్పుడు కోయదొరలు

తే॥ ఏగుదెంచి మహీపాలు నెగుటనిలిచి
నయముతో వంకవంకదణ్డములొనర్చి
మంజుమృగమదగజకుంభమౌక్తికాదు
లందముగఁ గాన్కలిడి యిట్టులనిరి పెలుచ 14

తే॥ సామి! దేవర తండ్రి! శ్రీరాముఁవంటి
దొడ్డదొరవయ్య మామాట సడ్డచేసి
బప్పరాకువనైన నేర్పడఁగ వేగఁ
జిత్తగింపుమి యిప్పుడు విసిత్రముగను 15

మ॥ పులులుం దుప్పులు జింకలిఱ్ఱులును మన్బోతుల్ (సివంగుల్ నెఱా)
మెలుగుల్ సింబము లేదు లేనుఁగులు నెంతే గుంపులై వాల్మికం
బులుతో ల్లక బలువేటకాండ్ర పనిసేర్పుల్ గట్టి పెట్టించి యే
మలగన్గొన్నను దామెమై మలయుచుండ్రా మత్తిల్లి కన్పట్టెడిన్ 16

తే॥ అయ్య! వాకిలి మామనసైనయప్డు
మలలఁ దగనూసుసుందుము, మందుకైన
మెకముగనుపడ దెచ్చట నొకటి నుంచు
మందలై యున్న విప్పుడమందగతులు 17

సీ॥ సింగముల్ కనుపడ్డ భంగంబులై [illegible]
దగఁజం[illegible] [illegible]తల్లి [illegible]
ఏనుఁగుల్ గనుపడ్డఁ బీను [illegible]
[illegible] [illegible]
పందులుగనుపడ్డ [illegible]
హరిం[illegible] [illegible]యున్న[illegible]డు
ఇఱ్ఱులుగనుపడ్డ నఱ్ఱు [illegible]
[illegible]
సిన్నమె [illegible] [illegible] [illegible]
అయ్య! [illegible]సీ[illegible]బట్టెసిట్టు పట్టె

ఈల్గఁ జేయక యున్న మాం కేటిపేరు
మలలకే తెంచి మా వేఁటకాలయుఁ గనుఁడి 18

కం॥ అనిపల్కెడియాటవికులఁ
గనుగొని మందస్మితంబు కనుఁగవఁ దొలంకఁగ
ఘనుఁడా రాజశిఖామణి
ధనవస్త్రవిభూషణములు తగ నొసఁగె ననన్ 19

వ॥ వారలం బోవం బనిచి యప్పుడు 20

తే॥ గొరక లుర్విగోలలును దుపాకులును జిగురులు
వలలు బోనులు వాగురుల్ వాటమైన
చాటుతడకలు మొదలగు సాధనములు
వేడ్కఁ గొంచేగుదెంచిరి వేఁటకాండ్రు 21

సీ॥ కాలారిమోహాన మాల పెద్దఫిరంగు
బెబ్బులిబల్గుండు పెద్దతునక
బంగారుతీఁగె తుపాకి భైరవమాల
సింగిణిమణి రేఖ చిత్రరేఖ
చీఁకటిదొంగ కార్చిచ్చుమాలయదారి
మందులకొండఁడు మాలబంతి
మాటివెన్నెలకుప్ప నేరెడుబండు దొం
గలమిండఁడను నామములఁ జెలంగి

గీ॥ వైశ్యయుగ్మముకలహించుభాతి సారె
భాంకృతులొనర్చుచును దుర్నృపతులరీతి
బెట్టిదంబుగఁ జూచుచు వేఁటకాండ్రు
కుందనపుబట్టెడలఁ బట్టుకొనుచు రాఁగ
కదలె భైరవకంఖాణగణము లవుడు 22

——శంతనుఁడు వేఁటమార్గము వెడలుట——

వ॥ అయ్యవసరంబున 23

సీ॥ కులుకుగాఁ గస్తూరితిలకంబు నుదుటిపైఁ
దగదిద్ది సిగను సంపెఁగలమర్చి
వన్నెజాళ్వాపాగ తిన్నగాఁజుట్టిపై
మల్లెపూసిస్తు రుమాలగట్టి
కళ్కునుప్పాణిచౌకట్లు వీనిగఁబెట్టి
యెసఁగ సందిటను దాయెతులు వెట్టి
బలికెంపురవకెంపుఁ బతకంబు మెడవేసి
బంగారుసవ్రాఁత కబాయిదొడిగి
గీ॥ తళుకులీనెడిజరబాజుదట్టి మొల బి
గించి చొక్కపుబాకు ధరించిమించి
నిలువుటద్దంబులోపల నీడగాంచి
కంతువింతఁజెలంగె నాశంతనుండు॥ 24

వ॥ అప్పుడు. 25

ఉ॥ రంగుమెఱుంగువజ్రములరాజిలు పల్లము మేలిజాళువా
బంగరుసత్తలీనమును బచ్చ లమర్చిన మోముపట్ట యొ
ప్పంగనుపట్టఁ బాదరసముంబలెఁదిర్గుమ్మరు నొక్క తేజిఁ జే
రం గొనఁ దెచ్చి సాహిణి పురస్థలినిల్పిన నిచ్చమెచ్చుచున్॥ 26

క॥ నరపతి సమ్మదమొదవఁగ
సురపతి హరిపతిపయిం బ్రశోభితుఁడైన
ట్టిరవృంద దొరలు సచివులు
గురుతరముగఁగొల్వఁ దూర్యఘోషము లడరన్॥ 27

తే॥ హత్తి మొత్తములగుచు రాహుత్తు లెదుటఁ
గడఁగిచనుచేర వెలిజల్లిగడలమూకఁ
జేరి యిరుగడ లరిగెలవారు రాఁగ
వెల్లగొడుగులనీడ భూవిభుఁడుగదలె॥ 28

వ॥ ఇట్లు కదలి చని చని యా భూమండలాఖండలుండు ఖండోద్దండ గండభేరుండ వేదండ రిపుపుండరీక శుండాలగండక కాండద్విషత్ప్రకాండ మండల ప్రచండభైరవారావ వినిర్భేదిత పుండరీకభవాండభాండంబును గీచకనిచయకర్షణజనిత దవవహుళ విస్ఫులింగజ్వాలికామాలికా దర్శనస్పర్శనప్రశస్త ఖపిస్థల లంఘనజంఘాలగంధసహ వాహవ్యూహాదినిగ్రహవ్యగ్ర భిల్లపల్లవాధరీ కరాకర్షణ శరాసన వినిర్ముక్త వారుణశరాసార సమాసాదిత కాండవర్షాగమంబును నధోభువనశరణనిజకుల పరివృఢ సముద్ధరణకరణోదీర్ణ తార్ణ కర్ణేజపనిశిత ఖనిత్రసద్భశపోత్రోద్ఘాత వాహినీసైకతాంతరోద్వాంతఘన లుబ్ధలబ్ధామోద మేదుర సబ్ధరోమస్తోమ భీమభూమఘుర్ఘురనిర్ఘోష ప్రతిఘోషితాసన్న హిమవన్మహీధర గుహాకుహరంబును నరుణకిరణప్రవేశకలనాసంవర్ధమాన నిరంతర నిబిడాంధకార నిర్గంధన ధురంధర విద్యోతమాన జ్యోతిర్లతావితాన సముంజ సకుంజపుంజాభ్యంతరంబును నానావిహంగమిథునశరణ్యంబును నగు నరణ్యంబునందు సముచితప్రదేశంబులలో వలలెసంగించియు బోను లొడ్డించియు నుఱులు పఱఁగించియుఁ జోపుడుగోలలఁ జోపు వెట్టించియుఁ జెలంగునప్పుడు, 29

కం॥ దిసమొలవేలుపుగుఱ్ఱము
లసమానప్రౌఢిలుబ్ధకావళి పట్టన్
కసిమసఁగి వాల్మీకంబుల
వెసమసలక గీటణఁచె విలయస్ఫూర్తిన్ 30

• శంతనుమహారాజు సైన్యము మృగములవధించుట. •

కం॥ వేఁపులుకోపాటోపత భూపుని ముందటను మృగసమూహమున్ ద్రుంపన్
చూపులుతీపులుగొనఁగా వేపునఁగని వేటకాండ్రు పీసరచేతన్ 31

వ॥ మృగంబులపయిం గవిసి 32

తే॥ "బైసుమాలకపోదువుమీ బావ! నీవు
పిఱికిఁ బాఱకనఱకుమీ. ముఱంది! నీవు

కడకుజరుగకచీఱువిూ కోనక! నీవు
తలఁగిపోవక చెంతవిూ తాలి! నీవు 33

తే॥ ఏలయిన్నాళ్లు పెంచెమా నృపతిమిన్న
నేఁడుగా కెన్నటికిఁక మీ నేర్పులెల్ల"
అనుచుఁదమలోనఁ బంతంబు లాడుకొనఁగ
వసుధఁగూల్చిరిమృగముల నఱ్ఱగాసి 34

చ॥ పులిపులి నేతునంచు నొకపోటరి సూటిఁ బ్రుంగుబోయ గొబ్బునన్
బులిపయి కేగఁగా నది యుబ్బోసిన మీఁదికి దూకకింపఁ న
త్యలఘురయంబునన్ దనసహాస్త్రమునందలి వాడిబాకు త
ద్గళమునఁగ్రుచ్చి చీల్చె నెసకంబున, వాఁడెటువంటిశూరుఁడో 35

చ॥ ఉరుజవమొప్ప నొక్క మృగియుంగు మహోగ్రత నేగుదెంచు సూ
కరము నదల్చి బల్లెమును గర్భమునన్ వేసినఁ గట్టెవెంట స
త్వరముగ దంష్ట్రి రా భువికి వామకరంబున బల్లెమూఁది చ
చ్చెర వలకేలివంకిణిని జీల్చెగళంబు నృపుండు మెచ్చఁగన్ 36

వ॥ అయ్యవసరంబున నయ్యవనీపాలకుండు, 39

క॥ ఖడ్గమ్ములఁబడనలుకెను ఖడ్గమ్మున భూరిచిత్రకౌశలమున వి
ద్విడ్గహనదహనుఁ డహహా! రాడ్గణములు చుట్టునిల్చి స్తుతిసేయన్

క॥ తల్లడమందఁగఁ బార్థివ
తల్లజుఁ డత్యంతరోషతామ్రాక్షుండై
భల్లముల భూరి (బాహాభ
ల్లమ్ములఁ గసిమసంగె బలమేర్పడఁగన్)

వ॥ ఇత్తెఱంగున మృగయాలోలాత్ముండై యమ్మహాత్ముండత్యంతోత్సా
హంబు వొడమ యంతటం దనివితీరక మఱియునుం గడంగి, 40

మ॥ ధరణిం బంచముఖత్వమొందె శ్రుతివిస్తారాప్తి నామోదని
ర్భరదానోన్నతిగన్న సామజగతిన్ భంజించుసంయుక్ మహా

శరభాక్రాంతదిగంతరాళుఁ డగుచున్ సంరంభశుంభద్భుజా
త్యుగ్రశౌర్యోద్ధతిమీఱఁ జంపె నృపసింహుం డుగ్రసింహంబులన్ 41

తే॥ ఎన్నఁ జండాలులకు దానకును చనంత
కుంభినీసంభరణకేళిఁ గొమరుమిగిలి
నట్టు నిజగతి తగఁబూనె ననుచుఁ గెరలి
మత్తమాతంగములఁ గూల్చె మనుజపమౌళి 42

తే॥ మహిపరిస్థలసంస్థితామంసితాబ్జ
పత్రనామాప్తిఁ గాంచి గోగ్రాసహరణ
వృత్తి నేప్రొద్దుఁ గలరె మృగవ్రతులనుచుఁ
బుండరీకాళిఖండించె భూవిభుండు॥ 43

కం॥ హరివిద్వేషసమగ్రాశయ
గురుచేతోవృత్తిఁ బూనెఁ గొనరఁ దీనిన్
ధరణికి బలిసేసెదనని
శరభంబులఁ ద్రుంచె వృషపతి సరభసలీలన్॥ 44

కం॥ భూదయితుఁడనె పిలుఁగును
భూదారంబు లదియుఁ గాన భువి ఘనవృత్తుల్
నాదప్పి తెఱఁగునఁ బీనిన్
ఛేదించెఁ గనానవిభుఁడు చెండెఁ గిరులన్॥ 45

తే॥ ఆత్మవంశాధిపతియైన యబ్జునకును
హృత్కళంకిఁ బుట్టించి యుండెనంగ
కాన వీనిని వేఁటాడ నాసటముగ
హరిణశశంబులఁ గూల్చె మహామహుండు 46

కం॥ హరిగతుల మెఱయుచున్ శం
బరభంజన విలసనమునఁ బరఁగుచు సతను
స్ఫురణ సలుపఁ బరిహరియును
నగిమా నెసఁగె నవ్వుచుఁ గాజకందర్పుఁ డొగిన్॥ 47

వ॥ అంత 48

కం॥ పురహరకరసారంగము
హరిణాంకహృదంతరాళ హరిణముదక్కన్
ధరనెన్న మృగము పచ్చుక
పురమయ్యెన్ రాజతిలకు పొలుపగు వేటన్॥ 49

వ॥ ఇత్తెఱంగున నారాజపుంగవుండు నిరాఘాటవనంబున మేటిమృగంబులగీటణంగించి వేటకాండ్రుగొనితెచ్చిన వ్యాఘ్రనఖంబులు చమరీవాలంబులు దంతావళదంతంబులు కిటిదంష్ట్రలు కస్తురిపిణియలు కైకొని వారికి బహుధనంబులొసంగి పంది కుందేలు దుప్పి జింక మొదలగు మృగంబుల సరసతరసవిసరంబులు పాళ్లిడి యటఁ జనిచని ముందట, 50

—• శంతనుఁడు హిమవత్పర్వతమును వర్ణించుట •—

సీ॥ మదజాల పదజాల పదకూల మృదు బాల
పవననిర్గతతుంగ భంగసరసి
తతదరీ గత ఝరీ హితపరిస్థితహరి
ప్రకరసద్ఘూత్కృత చకితభిల్లి
గురు తుంగ తర శృంగ వరసంగత రథాంగ
శాత్రవ మిత్ర నక్షత్రపాళి
స్ఫుటదంత పటుదంత పుటకాంత తట సంత
త విహారకలితగంధర్వయుగళి
గీ॥ లలితపికమధుకరశుకకలరవముఖ
విహగకులకలకలరవమహితసరస
మృగులకిసలయకుసుమఫలదళవిలసి
తధరణిరుహాళి యత్తుహినధరమాళి॥ 51

వ॥ కన్నెదురం గన్పట్టనత్యంతసంతోషస్వాంతుండై కనుంగొని యగ్గిరికి నమస్కరించి, 52

చం॥ హారునకుఁ గూర్మిమామ తుహినాద్రికి సంభవసీమ మేనకా
గురుకుచపాళిసామ్య మటకోటులకెల్లను దావలమ్మ భూ
ధరవరుఁ డంబికాపతి యుదారతఁ గన్నగురుండు బాపురే
సరసనమస్తసద్గుణనిశాంతము నీహిమవంతముం చొగిఁ॥
వ॥ తత్ప్రభావంబు వర్ణించుచు నటఁ బోవంబోవ,
శా॥ రంగద్రూపవినిర్జితాంగజుని పై రాజద్గతిన్ వీచె స
ద్గంగాతుంగతరంగలోల మధులిడ్డంభీర ఘోషస్ఫుర
ద్గాంగేయాంబుజఫుల్లహల్లక లసద్గంధానుబంధాప్తి (స్వా
మ్యం)గొంపోయినరీతి గంధవహుఁ డామోదానుసంధాయియై
వ॥ అంత ముందట॥

ఉద్యానవనవర్ణన

సీ॥ కాంచనకాంచన కాంచనావాసంబు
పున్నాగపున్నాగ భూషితంబు
శ్రీఫలశ్రీఫలశ్రీఫలాగారంబు
మందారమందారమంజులంబు
సురసాలసురసాలసురసాల నిలయంబు
కేసర కేసరభాసురంబు
వంజులవంజులవంజులాస్థానంబు
చందనచందనబృందయుతము
మదనమదన సమూహ రమ్యస్థలంబు
దంతశఠదంత శఠసముదాయసదన
మగువలుఁగన్నులపండువై యలరునట్టి
వనముగనుగొనె మేదినీవల్లభుండు॥

వ॥ కనుంగొని యవ్వనంబు చేరంజని యచ్చట నొక్క రమ
ప్రదేశంబున సైన్యంబుల విడియ నియమించి మృదుల తరపదకమలకీ

తరత్న పాదుకాయుగళుండై తన కత్యంత ప్రియమిత్రుండగు విశారదుం డను మంత్రినందనుకరంబు కరంబునం గీలించి యుద్యాన రాజకాభ్యంతర స్థలంబున సంతసంబున విహరించు కంతువసంతుల వింతదనర్పుమానం జని చని హిందోళసుందరీసందోహాగరుత్సంఘాతసంభూత వాతపోతోద్ధూత బాలరసాలమూలేందుకాంతాలవాలసన్నిహిత ప్రవరసరిత్కూలసంవ ర్ధమానకాంతార వారశీర్యస్కంధఫల రంగవల్లికాయమానాంగణరం జితనికుంజపుం జ్యోద్యచ్ఛితాచ్ఛాదనప్రవేష్టిత కాసారసంజాతకంజాత మంజుకింజల్కపుంజ సమంజసరథాంగచక్రాంగ విహంగకులకోలాహ ల ప్రతిఘోషితానంత మణికాంతమణికుట్టిమప్రదేశంబుల నిలుచుచు వలితెమ్మెరలు గ్రమ్ముకొనఁ గమ్మతావులు కుమ్మరిలు నిరంతర నీరంధ్ర వాసంతికాలతానికాంతమ్ముల యిమ్ముల దొమ్మిగొని ఝుమ్మని నాదమ్ముల మోదమ్ములొసఁగు నొకరితుమ్మెదల మొత్త మ్ముల చిత్తమ్ములకుఁ దత్తరమ్ములం గ్రమ్మఁజేయు తనుపరిభాగాచ్ఛా దితాచ్ఛకుసుమగుళుచ్ఛాభిరామ హేమప్రభాంకుర శాఖోపశాఖాశి ఖాంతర కులాయసమేధమాన రాజద్రాజకీర శారికానికరమధుర వ చోవిశేషంబు లాలకించుచు గొప్పలై విప్పలరిగి యొప్పుమీఱు కురు వేరుచప్పరమ్ముల క్రేవల నెత్తావులదీవులై తేఁపమీఱు పూవులంజూ పట్టు క్రొవ్వులం బెనఁగొన్న కన్నెమావులపై మిన్నుముట్టి చెన్నుగలసుర పొన్నగున్నలచాయఁ జల్లదనంబుల కెల నెల్లయెడగు మల్లియల నెనసి యల్లిబిల్లిగనల్లుకొనిన మొల్లతీవపొదరిండ్లసజ్జసిబుకొసిన గొజ్జంగిపూవు లపొదల బోరునం జిలుకు నిహారవారిపూరంబులు నిండి మెచ్చువచ్చు పచ్చపచ్చరాకట్టు దొనలచెంగట [illegible] జెంగలువయానెనసూ టినీటిపోటుచూపు కీరఘోషంబుల మటిధాతిగలిగి నిగనిగని తోఁగజేని రాలంగట్టిన నిద్దంపు నుద్దులకుం గులు చెఱంగులఁ బొరంగలించు మోహాం బుల నిధుపనంబులఁ జెలంగు మయూర మిథునంబులం గాంచి హర్షించు చు నా రాజన్యనందనుండు విశారదునకిట్లనియె. 58

క॥ ధరపురభిత్సురవనతరు
లరుదుగ నివ్వనమునఁ గన్పట్టుఁ బ్రియా! కాఁగా దే
యురుగతిఁ జెందఁగ నేటికి
సరవిన్ నందనమునకుఁ గను తానాఖ్యల్॥ 59

క॥ శ్యామసదాళుల్ చెలఁగఁగఁ
గోమలపురుషతిలకాప్తి గొనకొని యునికిన్
శ్యామ సదాళుల్ చెలఁగఁగఁ
గోమలపుర్షతిలకాప్తి గని సతి నటుపుదే॥ 60

సీ॥ ఘనసారములఁ బోలు ఘనసారములచాలు
బహుళసగ రూఢపటిమఁ గాంచి
సురసాలములఁ బోలు సురసాలములచాలు
సుష్టఫలావాప్తి నేపుచూపి
స్యందనమ్ములఁ బోలు స్యందనమ్ములచాలు
సుందరచక్రాప్తి నందగించి
పున్నాగములఁ బోలుఁ బున్నాగములచాలు
స్థిరమహాభోగసంస్థితి రహించి
గీ॥ కంటివే నివ్వనగ్నసఖా ! మదీయ
సద్వచోగతి నాయాయి సాలములను
చిత్రశ్రృంగార(చేష్టితా) శేషలీల
సలలితంబైన యువ్వనస్థలమునందు॥ 61

క॥ అని పసిఁగవి చతురోక్తులు
మనమలరఁగఁ బల్కు నృపకుమారము హేందుఁ గన్
గనుగొని యిష్టసఖుండును
ఘనవాగ్వైభవవిలాసగతిఁ దేటపడన్॥ 62

సీ॥ చిగురుటాకుల పేరఁ జెంగావి తగఁగట్టి
ఫలముల పేర భూషలుధరించి
విరులగుత్తుల పేర మెఱుఁగునవ్వు వహించి
పైకనాదము పేరఁ బాటఁబాడి
గురుపరాగము పేర సిరిగంధమలఁది భృం
గావళి పేరఁ గొ ప్పలవరించి
పూఁదేనె పేర సంమోదాశ్రుగతినొప్పి
కలహంసముల పేర గతులనొంది
వనరమాదేవి దేవ ! భవత్సమాగ
మోత్సవంబున నెంతయు నుల్లసిల్లె
ఘనులు మీ రేగుదెంచుటకంటె నెక్కు
డైన సంతోషభోగభాగ్యములుకలవె 63

చం॥ లలితవబిందుబాలక విలాసగతిన్ సుమకోటిగన్పడన్
గలితమదాంబుబిందువులకై వడిఁ బుష్పరసంబుజారఁగాఁ
జెలఁగుచుఁ జైత్రుఁ డంచితవిశేషరమం దగుమీకుఁ గానుకగా
నిలిపిన కుంజరమ్ములన నిర్మలకుంజములొప్పె నచ్చటన్ 64

మ॥ వనజాతాంబకరూపు లీ రిటకురా వాంఛన్ లతాసుందరుల్
వనజాతారిశిలాప్రకల్పితమహావారావళీ రాప్యభా
జనసంఘంబుల (మల్లికాప్రసవ)గుచ్ఛస్వచ్ఛముక్తాళి పెం
పెనయన్ నించి విచిత్రభూతిని నివాళింపించినట్లొప్పెడిన్" 65

వ॥ అనిపలుకుమంత్రినందను వచోవిలాసమకరందబిందుబృంద
మ్ములు కర్ణంబున కమందానందంబు పొందుపఱుప నారాజనంక్రందన
నందనుండచ్చ టచ్చట సంచరింపుచు,

శ్రీసోమేశ్వరాయనమః.

స్వర్ణకారవ్యవహారము.

తృతీయభాగము.

శ్లో॥ కావేరీవిరజాతోయం వైకుంఠంరంగమందిరం
సవాసుదేవోరంగేశః ప్రత్యక్షంపరమంపదం

కం॥ శ్రీరంగనాయకులపద। మారాధిగనాక సేవ్యమగుఁబూర్వమ్మునం
దారంగనివలస మది। యారంభోద్వర్ధనంబు లైయుండవాకో

ఆ॥ ఆలకించి పైవ్యయప్రయాసములెల్లఁ
గొంతవఱకు ధనముఁగూర్చి నాకుఁ
బంపియుండినట్టి బ్రాహ్మణకోడూరి
బ్రాహ్మణులకుఁ జేతుఁ బ్రణతిశతము

కం॥ అల్లీ సాయ మొనర్చిరి ముట్లూరుచమళ్లమూడి మొదలగు నాయ
చోట్లవసించెడిద్విజులును। సెట్లును, నవ్వారికెల్ల శ్రీ వర్ధిలుతన్

కం॥ పడరానిపాట్లుపడి యె।
క్కడకోచని యేమొచేసి కడుమొనగాండ్రం
గడియించిరిసాక్ష్యములై।
పడిగని ప్రతివాదులైన స్వర్ణాపహరుల్॥

కం॥ మేమాదినివ్రాసిచ్చిన। యామాటలకెల్ల ఖండనాంశంబులఁదా
మేమేమోకుదిరిచికొని। వేమా అద్దాసి వల్లెవేసిరి సరిగన్

ఆ॥ మంచివైదినాలు మాసంబువాయిదా
న్యాయకర్తచేత నీయఁబడఁగ
కమ్మ రెడ్డి వెలమ కమసాలి మాలలన్
సంఘటించుకొనిరి సాక్ష్యమునకు

తే॥ వచ్చెఁ గ్రమముగ వాయిదా, వొచ్చిరప్పుడు
ధర్మసభ వారలంద అధర్మమాని

ఆది మూడవప్రతివాదియైన నంది
గామ • కాశీపతికి బోను ధామమయ్యె 7

కం॥ అందఱుప్రతివాదులలో ముందరఁజెప్పఁగొనఁదగిన మొనగాఁడీతం
డందునఁగాదె వకీల్సొదలం దజ్ఞునే గ్రహించె లలిసాక్ష్యముకై 8

తే॥ అనిన ననకున్న నితరులు తనను బ్రాహ్మ
ణుఁడటంచును ననుకొని నోటినిండ
§ నేను బ్రాహ్మణుఁడ నటంచు నేర్పరియయి
స్వకుచమర్దనసామ్యంబు సార్థకముగ 9

కం॥ జననముకమసాలిగ, ము
ధ్యను విశ్వబ్రాహ్మణుఁడుగ నయ్యెను, ప్రకృతం
బున బ్రాహ్మణుఁడుగ మాఱెను
కన ముందిఁక నెవ్వరగునొకొ యీతఁడహో 10

...1911వసంవత్సరము 6వనవంబరు...ప్రతివాది తరఫు 1వసాక్షి......

నా పేరు నందిగామ•కాశీపతి (2వప్రతివాది) § నేను బ్రాహ్మణుఁడను-మాకు యాజనకర్మమున్నది. మాకులములో యాజ్ఞికముచేయఁగలవా రున్నారు. వారు మాయిండ్లలో యాజ్ఞికముచేయింతురు. మాకు షోడశకర్మను లున్నవి. వాని వైదికుఁడు. వైదికులవృత్తి బిచ్చమెత్తుట. ఇతరకులమువారుకొందఱు మాయిండ్లలో భోజనముచేతురు. మాగ్రామములోఁ బాతపాటమ్మ పోలేరమ్మ యను గ్రామదేవతలున్నవి. మాకులమువారె యీదేవతలకుఁ బ్రతిష్ఠచేసినట్లు చెప్పుదురు. పోలేరమ్మను మాగ్రామములోఁ గ్రొత్తగాఁ బ్రతిష్ఠచేసినారు. నందిగామతాలూకా వోలేటిలక్ష్మయ్యయనునతఁడు ప్రతిష్ఠచేసినాఁడు. నాకు మంత్రములురావు- నేను బ్రాణప్రతిష్ఠ చేయలేదు. గ్రామదేవతలకు బ్రాహ్మణులు బోనములుచెల్లింపరు. వైదికులుకూడ బోనములు చెల్లించుటకై వెళ్ళరు. గ్రామదేవతలయుత్సవములకు శూద్రులయొద్ద నుంచి చందాలు వసూలుచేతురు. అర్చకులు కుమ్మరలు గొల్లలు. 1వప్రతివాది ప్రతిష్ఠచేసిన తర్వాత గ్రామములో శూద్రులందఱు దేవతలకు బోనములుచెల్లించుచున్నారు. వాదియున్నడు బోనముచెల్లింపలేము,

కం॥ ♦వైదికులఁట సంకరులఁట
§భూదేవులొ యింకనెవరొ పుడమి నియోగుల్
తాఁ దెలిసికొనఁగ లేదఁట
ఈధోరణి బాగుగ వినుఁడీ సుజ్ఞజనుల్! 11

చం॥ ఇతని స్వభావసిద్ధమయి యేర్పడుధోరణికా దిదంతయుం
ఋతుమతికిన్ వితంతువున కేలవివాహముసేయరాదటం
చతిశయవాదముల్సలుపు చంబుధియానముసేసి పర్ణవుం
జ్యోతినొనరించు ప్రాజ్ఞుఁడగు నొక్క నియోగివకీలు బోధయా 12

తే॥ వారికంతగబోధించి వైదికులను
సంకరులఁగను జేయనే చాలెఁగాని
మఱినియోగులనేని బ్రాహ్మణులఁజేయఁ
జాలకయుపోయెఁ బాపమా చతురతముఁడు 13

ఉ॥ పుట్టిననాఁటినుండియునుబూర్తిఁగ నొక్కటెయూరనుండి యి
ప్పట్టున నాత్మపక్షమున బాగుగ సాక్ష్యము చెప్పవచ్చుచు
న్నట్టిఁడు *రంగయాహ్వయుఁడు,నాతఁడుబ్రాహ్మణుఁడౌనొకాదొయీ
దట్టుఁ దెలుంగఁడంట, మతిదార్ఢ్యమటన్న నిటుండనాఁగదా 14

ఆ॥ ఏవమనక †శూద్రులే తెంచి భుజియింతు
రంట తనదునింట నన్నమిడిన

క్రాను - పూజచేయుటకు నే నా దేవతల యాలయములకుఁ బోను. ♦వైదికులు బ్రాహ్మణులుకారు-వారు సంకరులని నేనువిన్నాను-వైదికులు గాక యితరు లెవరు బ్రాహ్మణులు గాఁబిలువఁబడుదురో చెప్పలేను. §నియోగులు బ్రాహ్మణులగుదురో కారో నాకుఁదెలియదు-మాకరణము*రంగయ్య బ్రాహ్మణుఁడగునో కాదో నాకుఁదెలియదు-వైదికులు కరణములు మాయిండ్లలో భోజనముచేయరు. క్షత్రియులు మాయిండ్లలో భోజనముచేయుదురేమో నాకుఁదెలియదు- వైశ్యులు మాయిండ్లలో భోజనముచేయరు.†శూద్రులు మాయిండ్లలో భోజనముచేతురు. శూద్రులలోఁ దెగభేదము నేను జెప్పలేను-నేను కృష్ణయ్యయనురెడ్డి మాయింటిలో భోజనముచేయును-అతఁడు నా సా

కాని *జననమాదిగా నొక్క రెడ్డికే
పెట్టఁగలిగెనంట బీదయగుట॥ 15

తే॥ వైదికుల్ బ్రాహ్మణులుగారు, వారివృత్తి
ముష్టియెత్తుట యనిపించి మురిసినట్టి
వారిచాతుర్యమే కడు వర్ణ్యమగును
గాని యింత తెగింపంగఁగలఁడె యితఁడు॥ 16

తీగాఁడు. అతఁడుగాక మఱియే శూద్రుఁడును మాయింటిలో భోజనముచేయుట నేను జూచుట తటస్థింపలేదు. మాకులపువారిలో నికను నే యితరులయిండ్లలోను శూద్రులు భోజనముచేయఁగా నేనుఁజూడలేదు, నేను *స్థితిగతులుగలవాఁడను గాకపోవుటచే శూద్రులకంటెఁ దక్కువజాతివారి కెన్నఁడును నన్నము పెట్టలేదు-పందిటివారిపాలెములోఁ గొందఱు కమ్మరులును జాకలులును మాజాతివారియింటిలో భోజనముచేయఁగాఁ జూచినాను-వారి పేరులు చెప్పలేను. 2,3 సంవత్సరములక్రిందట మాబావమఱఁదియింటిలో వివాహములోఁ జూచినాను-మావృత్తి శిల్పము-మేము విగ్రహములఁజేతుము. ముహూర్తములు పెట్టి యిండ్లుకట్టుదుము, బంగారుపుఁబని చేతుము-కొందఱు చదువుకొన్నవారు పౌరోహిత్యముచేతురు. శాస్త్రములలో మాకులమును గూర్చి పండితులవల్ల నేమిగాఁ జెప్పఁబడినది నాకుఁదెలియదు. మాకుల మంతయు నొకటే. మాకులములోఁ దెగలులేవు. నేనువ్రాసిన దస్తావేజులలో విశ్వబ్రాహ్మణుఁడనని వ్రాసికొన్నాను. మాకులమువారందఱు ప్రతిష్ఠలుచేయించుచున్నారుకాఁబట్టి మాకుఁ బ్రతిష్ఠాధికారముకలదని చెప్పుచున్నాను. మాకులములోఁ గొందఱికి దహనకర్మముకలదు. మాగ్రామములో నెవరును మాకులములో దహనకర్మముచేయరు. వైదికులు బిచ్చమెత్తుట చూచుచున్నానుగాఁబట్టి వారు భిక్షాటనముచేత జీవింతురని చెప్పుచున్నాను, ఇతరకులమువారుకూడబిచ్చమెత్తుట చూచినాను. మాగ్రామదేవతల మొదట నెవరుప్రతిష్ఠించినారో నాకెవరును జెప్పలేదు. అనఁగాఁ బెద్దలుచెప్పలేదని యర్థము-మేము-చేసిన ప్రతిష్ఠకుఁబూర్వము వైదికులవల్లఁ బ్రతిష్ఠజరిగినది. 1వప్రతివాది ప్రతిష్ఠచేసినప్పుడాలయములో నేను లేను-1వప్రతివాది యేమిచేయించినది నాకుఁదెలియదు. సిరిపురగవు, ఓంకారమునువతనిని నేనెఱుఁగుదును. అ

మ॥ *ప్రవర చెప్పఁగ లేకపోయెను బ్రాహ్మణుండను నేనటం
చెవరునే ననరాదు, నిస్పృహ హేళనం బొనరించిన
ట్లవని దేవులలోన నెందఱో యిట్టి వార్కల నొక్కటా
దివసమేగ దగ సంధ్య హార్చినఁ దెలెడిం బ్రవరాదులున్॥ 17

సీ॥ ఆచమనం బేని యాచరిఁ పక హేలఁ
గూర్చుండి తిను వారు కొంతమంది
చొక్కాలు విడువకే యెక్కడో కూర్చుండి
కుడిచియే గడువారు కొంతమంది
బూట్సు కాళులతోనె సీట్సుపైదయు చేసి
కోరి మీల్గొను వారు కొంతమంది
అదియిది యేమంచు నన్యజాతులయిండ్లఁ
గూడ మెసవువారు కొంతమంది
గాఁగ సర్వముగ జగన్నాథమైపోనఁ
జొచ్చెఁ గలిమహత్త్వ మెచ్చియిపుడు
ఇల్లుగాలుపట్ల నెగిరి వాసాల్దూయు
లలిని సంధ్యమాట దలఁపనేల 18

ఆ॥ కమవుచించికొనినఁ గాళ్లపైఁ బడఁగల
దేలదీసి గూర్చ్చి యిపుడుచర్చ
ఏత్తికొన్నదాని నెక్కింపవలె గడ్డ
కనెడి సూక్తి చెపుదు నవలికథను 19

తనిది మాసలమే. శాస్త్రిములలో వైదిక లూర్వశిసంతతివారని చెప్పఁబడినట్లు నేను విన్నాను ఆంజనేయశాస్త్రి నాకుఁ జెప్పినాఁడు- అట్లే గ్రంథములలోఁ జెప్పఁబడియున్నదో యతఁడు నాకుఁ జెప్పలేదు. నాది సుపర్ణ సగోత్రము-మాగోత్రములు ఋషుల ద్వారమున వచ్చినవే. మాపూర్వీకులు విశ్వావసు తార్క్ష్య సుపర్ణులను వారివలన వచ్చినారు. *మాగోత్రప్రవర చెప్పలేను-సంధ్యావందనమంత్రములు నాకు రావు. నాకు గో వశానుములు వచ్చును.

తే॥ •కేశవాది చతుర్వింశ కృష్ణనామ
ములనె చెప్పంగలేని యీ ముగ్ధసఖుని
వదలి చవిచూపుదును బ్రతివాదికులపు
టొల్లమాలినపండితు నుక్తిసరణి 20

కం॥ *నానార్థరత్నమాలం। దానును నకోర్టులోన దాఖలుచేసెన్
దాన రథకారశబ్దం। బేనుడివిన నీచజాతినే వివరించున్ 21

తే॥ ఏమియుపయోగకారియో యెఱుఁగనేను
తమ కులౌన్నత్యముం దెల్పఁ దన్నిఘంటు
వదియెదారకేను మునుమున్న యాతనికిని
బ్రథమకబళాన మక్షికాపాతమటుల 22

కం॥ †రథకారాహ్వాయపూరుష। కథకం బైయుంచునట్టి కౌముదినుడి కీ
రథకారుఁ డొకఁడుదక్కన్ పృథివిసురార్థంబు చెప్పఁ బేలలుగలరే

•24 నామములలో నన్నియు నాకు తావు. నాయుపనయనమప్పుడు నరసింగుచంద్రశేఖర య్యయను మాకులపు బ్రాహ్మణుఁడు యాజ్ఞికము చేయించినాఁడు.

శ్రీ క్రాసు-నేను శైవుండను. శైవులందఱు చనిపోయినవారిని బాతిపెతురు... నందిగామ కాశీపతిప్రాలు......

...1911 వ సంవత్సరము 6 వ నవంబరు... 2 వ సాక్షి... నాపేరు వెలవర్తి శ్రీయాంజనేయశాస్త్రి...రథకారశబ్దమునకు రథముచేయువాఁడని యర్థము-ఈగ్రంథము *నానార్థరత్నమాల-ఇది నిఘంటువు-దీనినందఱును సాధారణముగా నుపయోగించుకొం దురు. 246వ పేజీ 118 వ శ్లోకము. సిద్ధాంతకౌముది పాణినికృతమగు వ్యాకరణము-దీని 826 వ పేజీలో †రథకారశబ్దమున కర్థము బ్రాహ్మణుఁడని చెప్పఁబడియున్నది.

---

* నానార్థరత్నమాల 246వ పేజీ

శ్లో॥ రథకార స్తక్షణిస్యా న్మాహిష్యా త్కరణీభవే

† సిద్ధాంతకౌముది 826వ పేజీ

సంజ్ఞాయాంచ ౬-౧-౨౨॥ అణం తేపరే తంతువాయోనామ క్రిమిః- అకృషిత్యేక- రథకారో నామ బ్రాహ్మణః॥

గుంటూరు టవున్ హాయిస్కూలు తెలుఁగుపండితులగు శిష్టా హనుమచ్ఛాస్త్రి

కం॥ †విశ్వబ్రాహ్మణశబ్దము। విశ్వంబున బ్రాహ్మణులకె వినియోగింత్రం
టీశ్వరముఖజుల్! మీరిక। విశ్వబ్రాహ్మణపదంబె వెట్టికొనుండీ 24
తే॥ వైదికుల్ బ్రాహ్మణులు కారు వసుధ ననుచు
కాశిపతి యూరకే చెప్పఁగాని యితఁడు
•శాస్త్రములనుండె నట్లనె, చదువుఁడింక
నరవి వైదికులార! తచ్ఛాస్త్రములను 25
ఉ॥ భోగముదంట యూర్వశియు, పుట్టినవాఁడఁట యవ్వశిష్ఠుఁ డా
భోగిని కీప్రకారముగఁ బూర్వమునందున *వజ్రసూచిలో

నేను 2వ ప్రతివాది నెఱుఁగుదును. అతఁడు బ్రాహ్మణుఁడు. సామాన్యముగా †విశ్వబ్రాహ్మణశబ్దము బ్రాహ్మణుల కుపయోగింతురు. వాదికులము నాకుఁ దెలియదు-వైదికులను నేనెఱుఁగుదును-కొన్ని•శాస్త్రములలో వైదికులు బ్రాహ్మణులుకారని వ్రాయఁబడియున్నది-*వజ్రసూచికోపనిషత్తులో వశిష్ఠుఁ డూర్వశికుమారుఁడని చెప్పఁబడియున్నది. ఈయూర్వశి సంకరజాతీయురాలైన భోగస్త్రీ వైదికులందఱికిని వశిష్ఠుని

గారి యభిప్రాయము.

మొత్తమున సంజ్ఞ దెలుచుండఁగా ఉత్తరపదము, అణ్ణంతమైనదగుచునుండఁగా మొదటిపదము, ఆద్యుదాత్తస్వరముకలదియగును. పరముగానున్న అణ్ణు కృఞ్ ధాతువు మీఁదఁ జేసినదికావుండవలయును. తంతువాయః, అనునది కృఞ్ ధాతువుపైఁ జేసిన అణ్ణంతము పరముగాఁగలదికాదు గావున ఆద్యుదాత్తమై "సాలెపురుగు" అను సంజ్ఞార్థకమయ్యెను-రథకారశబ్ధము క్రియావిశేషనియుక్త బ్రాహ్మణునకు సంజ్ఞయైనను, కృఞ్ ధాతువుపైఁ జేసిన అణ్ విశిష్టరూపము (కార) పరముగాఁగలదిగాన, ఆద్యుదాత్తముకాదని భావము- సంజ్ఞాయాంచ, అనుసూత్రముచే రథకారశబ్దము వ్యక్తివిశేషమునకు సంజ్ఞయగుచుండఁగా జాతివాచకరథకారశబ్దమని భ్రమించుట యొప్పదు. గోబ్రాహ్మణప్రముఖపదములు జాతివాచకములు_ఇవి సంజ్ఞావాచకములు। కావు-కామధేనువు, కృష్ణశర్మ, ఇత్యాదికములు సంజ్ఞలుగనుక, ఇచ్చట రథకారశబ్దము సంజ్ఞయేకాని జాతి కాదు. సముదాయఫలవాచి జాతియగుంగాని సంజ్ఞకాదు. కనుక జాతివాచకరథకారుండితండనుట శోచనీయము.

బాగుగఁ జెప్పఁబడ్డదఁట, వైదికులెల్లరు తద్వశిష్ఠ గో
త్రాగతులై చెలంగిరట, అందునఁ గారఁట వారు బ్రాహ్మణుల్

ఆ॥ అవ్వశిష్ఠమౌని యల యూర్వశీపుత్రుఁ
డగుట యట్టులుండ ధీనతనిభార్య
చాల హీనజాతిసతి యక్షమాలయుం
చుండెనఁట మనూక్తి ఖండితముగ 27

శా॥ ఏతాదృక్కుసతీపతుల్గనిన వాఁడే కాన తచ్ఛక్తి త
జ్జాతుండైన పరాశరుండు మఱి తజ్జాతుండు వ్యాసుండు తా
మేతిజ్జ్రాచినకాని బ్రాహ్మణులుగా నెన్నంబడంబోరఁట
ఖ్యాతిన్ వారలగోత్రముల్గలుగు వారౌ-రంట భూదేవతల్

శా॥ ఏతద్గోత్రజు లొక్క వైదికులె యం చీతండు వాక్రుచ్చె నో
ద్వైతారాధ్యనియోగివైష్ణవముఖుల్! తద్గోత్రముల్ వీడుఁడీ
ప్రీతి న్వీడకయున్న మీరలును ధాత్రి న్బ్రాహ్మణుల్గాక యే
హూతో పాటుగ నీచు సంకరులు మీ మానంబు గోల్పోయెదర్

తే॥ బ్రహ్మకొడుకై వశిష్ఠుండు ప్రథమమందు
*చాలకాలమునకు నిమిశాపనిహతి
నూర్వశీదర్శనస్ఖలితోరు మౌని
తేజమునఁ జేసి కలశానఁ దిరుగఁబుట్టె 30

యొక్కయు వశిష్ఠసంతతివారియొక్కయు గోత్రములైయున్నవి కాఁబట్టి వైదికులు బ్రాహ్మణులుకారని నేను జెప్పుచున్నాను-వశిష్ఠునిభార్య చాలహీనజాతిది. ఈసంగతి మనుస్మృతి 9వ యధ్యాయము 23వ శ్లోకమందున్నది. ఆమెపే రక్షమాల. శక్తి పరా

* మత్స్యపురాణము- గోత్రానువర్ణనము, 201వఅధ్యా- శ్లో॥ వశిష్ఠస్తుమహాతేజా నిమేః పూర్వపురోహితః॥౧॥...తంగత్వా పార్థివశ్రేష్ఠో నిమిర్వచనమబ్రవీత్ ॥౭॥ భగవన్! యష్టుమిచ్ఛామి తన్మాం యాజయ మాచిరం। తమువాచమహాతేజా వశిష్ఠః! పార్థివోత్తమం॥౩॥ కంచిత్కాలంప్రతీక్షస్వ తవయజ్ఞైస్సుసత్తమైః। శ్రాంతోస్మి రాజన్ విశ్రమ్య యాజయిష్యామి తేనృప!॥౪॥ ఏవముక్తః ప్రత్యువాచ వశిష్ఠంనృపసత్తమః ...సోహం సంభృతసంభారో భవన్మూలముపాగతః॥౧౭॥ న చేద్యాజయసేమాంత్వ మన్యంయాస్యామియాజకం। ఏవముక్తస్తదా తేన నిమినా బ్రాహ్మణోత్తమః॥౧౩॥ శశాపతంనిమిం

క్రోధా ద్విదేహస్త్వం భవిష్యసి... నిమిస్తం ప్రత్యువాచాథ ధర్మకార్యరతస్య మే ॥౧౫॥ విఘ్నం కరోషి నాన్యేన యాజనంచ తదిచ్ఛసి। శాపం దదామి యస్మాత్త్వం విదేహోఽథ భవిష్యసి ॥౧౯॥ ఏవముక్తౌ తు తౌ జాతౌ విదేహౌ ద్విజపార్థివౌ... ఏతస్మిన్నేవకాలే తు మిత్రశ్చ వరుణస్తథా ॥౨౩॥ బదర్యాశ్రమమాసాద్య తపస్తేపతురవ్యయం। తపస్యతోస్తయోరేవం కదాచిన్మాధవే ఋతౌ ॥౨౪॥... ఊర్వశీ తు వరారోహా కుర్వతీ కుసుమోచ్చయం ॥౨౫॥ సుమనోజ్ఞతరవసనా తయోర్దృష్టిపథంగతా। తాందృష్ట్వేందుముఖీం సుభ్రూం నీలనీరజలోచనాం ॥౨౬॥ ఉభౌ తు చుక్షుభుర్దేవౌ తద్రూపపరిమోహితౌ। తపస్యతోస్తయోర్వీర్య మస్ఖలచ్చ మృగాసనే ॥౨౭॥ స్కన్నం రేతస్తతో దృష్ట్వా శాపభీతౌ పరస్పరం। చక్రతుః కలశే శుక్రం తోయపూర్ణే మనోరమే ॥౨౮॥ తస్మాదృషివరౌ జాతౌ తేజసా ప్రతిమౌ భువి। వశిష్ఠశ్చాప్యగస్త్యశ్చ మిత్రావరుణయోర్ద్వయోః ॥౨౯॥

దేవీభాగవతము షష్ఠస్కంధము.

క॥ అమలతరవర్తనుం డుత్తముఁ డిక్ష్వాకుతనూజుండు ధర్మాత్ముఁ డాభూరమణశిరోభూషణమన। నిమియనులోకచక్రవర్తి యెసగడు నృపాలా ॥౩౭౯॥... వ॥ పదంపడి యొక్కయెడ నానృపతివరుండు దీర్ఘకాలంబగు నొకజన్నంబు సేయఁదలంచి... కులగురుండగు వశిష్ఠుం గాంచి యిట్లనియె ॥౩౮౦॥ తే॥ పదువేలవత్సరములయ్యంబుజార్థి। గుఱుచి జన్నంబొనర్చెద గురువరేణ్య! సకలయజ్ఞసంభారంబు సంగ్రహించి। నాఁడె చేయింపుము నన్ను పునకతఁడనియె ॥౩౮౧॥ వ॥ అంబామఖంబొనర్ప నుద్యుక్తుండై పాకశాసనుండింతకు మున్నె నీవలె నన్నుం బ్రార్థించె నాజన్నంబును బంచశతవర్షాత్మకంబు దాని నెఱవేర్చి పిదప నీజన్నంబున కరుదెంచువాఁడ నంతదనుక నాఁగుము నావుడు నిమి యిట్లను ॥౩౮౨॥ కం॥ మునుపె బిలిచితి జన్నమ్మునకున్ సంభారమెల్లఁ బూరించితి మా యినకులమునకున్ గురుఁడవు। ననువందనచేసి యరుగ న్యాయమె నీకున్ ॥౩౮౩॥ వ॥ ధనలోభమ్మునం జేసి నిట్లొనరింపఁ దగదని మాటిమాటికి నివారితుండయ్యు వశిష్ఠుండు గణియింపక సురపతి మఖమ్మునకుం జనియె ॥౩౮౪॥ ఉ॥ పిమ్మట వైమనస్యమున వేగ మెలర్చి నిమిప్రభుండు సత్సమ్మతు గౌతముం గురుపదమ్మున నిల్పి తుషారభూధ్రపార్శ్వమ్మున జేవికిన్ మిగులసమ్మతి గాఁగ మఖంబొనర్చె రైపేయ మున్నెల్లబుత్విజాలమాన్యులఁ జేసె నపారదక్షిణన్ ॥౩౮౫॥ వ॥ ఇంతకుమున్న వశిష్ఠుండింద్రమఖంబు సంపూర్ణంబొనరించి తత్కృత పూజలందనిసి యజ్ఞదీక్షాసాధ్యమ్మున నిమింగనవచ్చిన నిగ్రాహకుం గ

ఆ॥ కావ వజ్రసూచిఁ గన్పట్టు సూర్యాశి శబ్దనిష్ఠమైన సప్తమికిని
అరసి మూడనర్థ మధికరణత్వంబుగాఁ బండితప్రకాండులార!॥
క॥ సతిసప్తమి చేసిఁ "దాత్సతియుటగుండంగ" ననుచు స్పష్టార్థంబై
ఇతరప్రమాణములఁ బ్రఖ్యాతి రేకింపక కుదిరెఁ నంతయు సరిగన్॥ 32

దర్శనంబొసంగఁ బోమె! దానఁ గోపించి వసిష్ఠుండు ॥౩౭॥ చం॥ కులగురు నంద్యజించి మదిఁ గొంకక వేఱొకనిన్ వరించినా। యలఘుపదమ్మనన్నిలిపి యాగ మొనర్చుచునంతఁ బోకయి। వ్వలనినుఁ జూడఁగాఁ గనిటు వంచనఁ జేసితి నీదు దేహమి। యిలఁ బడెడిన్ విదేహగతినిప్పుడె చెందుము శాపమిచ్చితిన్॥ ౩౮ ॥ వ॥ అనుచు నమ్ముని వచనమ్ములకుఁ దలఁకి భృత్యులు నృపుని లేపిన నతండును జనుదెంచి శాపంబిచ్చుటయె యెఱింగిన వాఁడు గావున గురు నకిట్లను॥ ౩౯॥...క॥ నీదోసము నాయందా। పాదించి శపించి తింత పాపపుఁ గోపం। బూదిన నీ దేహమునకు। నాదశయఘటిల్లు నిటయ న్యాయమ్మగుటన్ ॥ ౪౦॥
వ॥ ఇట్లు నృపురును బరస్పర శాపోపహతులైరి పదంపడి వసిష్ఠుండు ......వరుణాలయమ్మునకరిగి దేహత్యాగంబొనరించి జీవాంశమ్మున మిత్రావరుణుల యందుఁ బ్రవేశించె నంత గొండొక కాలమ్మునకు ॥౪౧॥ క॥ అచ్చటికి నరుగ నూర్వశి యచ్చపలాక్షిఁ గని వారలతికాముకులై యచ్చరకిట్లని రెంతయు బొచ్చెమునకుఁ గానిమూర్తి పొసఁగె యనంగన్ ॥౪౨॥ చం। చెలి! నినుఁ జూచి మామనము చిక్కెను జక్కెరవింటి జోదు కో। ల్ములకుఁ దలంకుమాన్చి దయ దాపఁ కయిచ్చుసువచ్చినట్లుదా। ముల మముఁ గూడి కేళికలఁ జొక్కఁగ నానృడు వారియందు నిశ్చలమతియై వసించె నటఁ జారువిలోచన కూర్మి నెంపునన్ ॥౪౩॥ మత్తకోకిల॥। నారి తేజము కుంభమందు నవారణన్ బడె నంతలో। జారుదేహులు మానులిర్వురు సంభవించిరి దానన న్వారిలోఁ బ్రథముండగస్తి ప్రభావశాలి వసిష్ఠుఁడున్। ధారుణీశ! ద్వితీయుఁడింతయు దైవపాక మెఱుంగుమీ ॥౪౪॥

భాగవతము-నవమస్కంధము-13వ యధ్యాయము

శ్లో॥ నిమి రిక్ష్వాకుతనయో వశిష్ఠ మవృతర్త్విజం। ఆరభ్యసత్రం సోప్యాహ శక్రేణ ప్రాగ్వృతోస్మి భోః॥౧॥ తం నిర్వర్త్యాగమిష్యామి తావన్మాం ప్రతిపాలయ। తూష్ణీమాసీద్గృహపతిస్సోపీంద్రస్యాకరోన్మఖం॥౨॥ నిమిశ్చలమిదం విద్వాన్ సత్రమారభతాత్మవాన్ ఋత్విగ్భిరపరైస్తావన్నాగమద్యావతా గురుః ॥౩॥ శిష్యవ్యతిక్రమం వీక్ష్య నిర్వర్త్య గురు రాగతః అశపత్పతతాం దేహో నిమేః పండితమానినః ॥౪॥ నిమిః ప్రతిదదౌ శాపం గురవే

ఆ॥ వజ్రిసూచినుండు వాక్యంబునాదిరి। నుండె॰ భాగవతపు టుక్తిగూడ
ఎట్లు వ్రాసినారో యింతయుం దుఁడొకమూలు। దానికర్థమచటఁదద్జ్ఞజనులు

చ॥ శ్రీమనువసిష్ఠసంగతిని శూన్యతనొందెను నక్షమాలయుం
చనియెనుగాని హీనయగు నామెనుగూడి యశుద్ధుఁడయ్యె నా
యనయని పల్కయుండఁ, డదియర్థముగామినో యై దురూహనో
మన కమసాలిపండితుఁడు మాటికి వాదములాడఁజొచ్చెడున్ ॥34

చ॥ ఇతఁడనురీతి హీనతమయే యగుఁగాక తదక్షమాల, యా
యతివకుఁగాను శక్తి యుదయంబునయుంట, యతండరుంధతీ
సుతుఁడనుచుం బురాణములఁ జూపను, నామెయె యీమెయంచు నే
కృతియు వచించియుండ, దిఁక నెవ్విధిసంకరుఁ డాతఁ డయ్యెడిన్ ॥ 35

చ॥ ఒదవునుగాక యవ్విధి నె యూర్వశియందు వసిష్ఠుజన్మ, మ
య్యదియు ద్వితీయమయ్యెడిని, నంతకుమున్ ప్రథమంపుజన్మమం
దుదయమునొందె శక్తి యన నొప్పదె, యందుల కెద్దియేనియున్
గుదిరెడిచో విరోధ మదికూడ వచింతురుగాక తక్షకుల్ ॥ 36

తే॥ అప్పను విప్రుఁ డొకదశక్తి యతనిపుత్రుఁ
డౌ పరాశరుఁ డాతనియాత్మజుండు

ధర్మవర్తినే॥ తవాపిపత తాంఁదేహో ...భా దగ్ధముజాతః॥౫॥ఇత్యుత్సృజ్య స్వం దేహం నిమి రథ్యాత్మకోవిదః। మిత్రావరుణయోర్జజ్ఞే॰ హుహ్యార్వశ్యాం ప్రపితామహః॥౬॥

శ్రీధరీయవ్యాఖ్య

ఇతీతి॥ ఊర్వశీదర్శనాత్ స్కన్నం రేతః స్తాభ్యాం కుంభే నిషిక్తం, తస్మాత్ ప్రపితామహో వసిష్ఠః జజ్ఞేతదాహ. మిత్రావరుణయోరితి...

శ్రీమనుస్మృతి 9వయధ్యాయము

శ్లో॥ అక్షమాలా వశిష్ఠేన సంయుక్తాధమయోనిజా। సారంగీ మందపాలేన జగామాభ్యర్హణీయతాం॥ ౨౩॥

తా॥ వసిష్ఠపరిణీతయై నికృష్టయోనిజాతయగు నక్షమాలాఖ్యయగుం మందపాలుడను ఋషిచేఁ గూడిన శారంగి చటకియును పూజ్యతనుబొందెను.

మత్స్యపురాణము 201వఅధ్యాయము

శ్లో॥ వసిష్ఠస్తాపయేమేధ...అరుంధతీం వరారోహాంతస్యాం శక్తిమజీజనత్ ॥80॥

వ్యాసుఁడును, గాన వారలయన్వయజు లెఁ
కేల విప్రులుగారంచు నొచఁగవలె 37
తే॥ అరయ వాసిష్ఠగోత్రముల్ ధర నియోగి
శైవ వైష్ణవ మధ్వాది సకలమహీసు
రులకునుండెడుఁ బ్రకృతంబు రూఢముగను
వైదికుల కొక్కరికె యంచు వదరనేల 38
చం॥ మఱియును నూర్వశీరమణి మాన్యయె దేవతకాంత యాటచే
సురలకు జాతిభేదములు చూపడ నెచ్చటనేని, యూర్వశీ
దగగళ వేశ్యయైన మఱి తక్కిన యా పురుషాంతముఖ్యులె
వ్వారో నచిఱుంపఁగాఁగలమె వాస్తవమున్మన మెంచిచూచినన్ 39
క॥ లేవు జరామరణంబులు। లేవీవర్ణాశ్రమములు లే విఁక నెన్నన్
కావునఁ బావనతములౌ। దేవతలను వాక లెన్నఁ దేలున మనకున్

ఆంధ్రకవులచరిత్రము- 2వ భాగము 108వ పేజీ

శా॥ శ్రీలన్మించి సమస్తధీకలనచేఁ జెన్నొందు నార్వేలవం
శాలంకారకరుల్ వశిష్ఠమునిగోత్రాంగుల్ బుధుల్ దీపర
త్శాలీలం బొగడొందిరందు వెలసెన్ సన్మాని భావప్ప వి
ద్యాలోద్వేలవిశాలకీర్తుల సుధీసందోహమందారమై

180 పేజీ- రాజలింగకవి

ఈకవి శైవుఁడగుట స్పష్టముగుచున్నది- ఇతఁడు వశిష్ఠగోత్రుఁడు...

3వ భాగము 147వ పేజీ.

గోపవరపు వెంకటకవి—ఇతఁడు...నియోగిబ్రాహ్మణుఁడు...వశిష్ఠగోత్రుఁడు

204వ పేజీ-కానాలనరసింహకవి

ఇతఁడు...నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు వాశిష్ఠగోత్రుఁడు,

శ్రీభగవద్గీత - చతుర్థాధ్యాయము.

శ్లో॥ క్షిప్రంహిమానుషేలోకే సిద్ధిర్భవతి కర్మజా॥ ॥౧౨॥ చాతుర్వర్ణ్యం మయాసృ
ష్టం గుణకర్మవిభాగశః...

శం॥ భా॥ హి యస్మాత్ మానుషేలోకే. మనుష్యలోకే... వర్ణాశ్రమాది క
ర్మాధికారాదితి విశేషః తేషాం వర్ణాశ్రమాద్యధికారిణాం కర్మణాం ఫలసిద్ధిః క్షిప్రం

కం॥ పతినియమము లేకుండిన
యతివలగుట వేశ్యలనుచు రంతియె కాని
శ్రుతిఁగల వేశ్యలవలెఁ ద
త్సతులను హీనలని చెప్పఁజాలరు విబుధుల్ 4

కం॥ వేశ్యాసంభోగంబును గాశ్యపిఁ గలుషప్రదంబు గాఁజూడజనిం
బీశ్యంధ్రిఁగొల్చి యూస్వః ర్వేశ్యాసంభోగమునకు వెడలదె దివికిన్

కం॥ ఊర్వీ స్వేశ్యాజనములు పేర్వనిన స్థూరమేగు పెదపెద్దలు తార్
సర్వక్రతువు లొనర్చియు నూర్వశ్యా ద్యప్సరసల నొందన్జనరే 1

కం॥ ♦నారాయణుఁడను ఋషివరు నూరువునం జనవమందె నూర్వశి, తాద
కన్యారివరాత్మజ దాసఁగుల నేరంగం గలదెశకి యెవ్వారలకిన్ 4

క॥ సర్వంసహా వేశ్యారతి
గుర్వఘములు గలిగెలకును గూర్చుచునుంచున్
స్వర్వేశ్య పుణ్యకార్యపు
నిర్వాహము లేక దొరకనేరదు సరిగన్॥ 4

క॥ దేవరహాస్యములవి మన
మేవిధిగం జెప్పలేము హేయములనుచున్
గావున దుర్వాదంబులఁ
బోవిడుచుచు సత్పథంబుఁ బూనుఁడు కుమతుల్। 4

భవతి,కర్మణా కర్మణా జాతా ॥౧౨॥ మానుషఏవలోకే వర్ణాశ్రమాదికర్మాధికార
నాన్యేషులోకేష్వితినియమః కింనిమిత్తమితి...చాతుర్వర్ణ్యమితి॥ చత్వారఏవవర్ణా చ
తుర్వర్ణ్యం మయేశ్వరేణ సృష్ట ముత్పాదితం, గుణకర్మవిభాగశః గుణవిభాగశః
ర్మవిభాగశశ్చ... తచ్చేదం చాతుర్వర్ణ్యం నాన్యేషులోకేషు- అతోమానుషేలో
ఇతి విశేషణం......

భాగవతము-ద్వితీయస్కంధము.

కం॥ ♦నారాయణుఁ దప్పుడుదన యూరువు వెసఁజీర నందు నుదయించెను శృం
గారంగ నూర్వశీముఖ నారీజనకోటి దివిజనారులు మెచ్చన్॥ 18

కం॥ ఊరువులందు జనించిన కారణమున నూర్వశియని ఘనతకు నెక్కెన్
వారల రూపవిలాసవిభోగములకు సూడిరంత నమరీజనముల్॥ 18

సీ॥ మొదట ♦ బ్రహ్మప్రాణమునఁబుట్టి § బ్రహ్మర్షి
వస్యుఁడై జగమున వన్నెకెక్కె
కాలాంతరమునఁదా ఘటమునం బ్రభవించి
* యిక్ష్వాకు కులగురుండై యయి మన
విష్ణ్వవతారమై వెలసిన శ్రీరాము
బహుళార్చనములకుఁ బాత్రుఁడయ్యె
¶ బ్రహ్మగానీ లేని బ్రహ్మర్షిపట్టాను
గృపను విశ్వామిత్రఋషి. కొసంగె॥

భాగవతము -తృతీయస్కంధము.

సీ॥ ♦ అరవిందసంభవు నంగుష్ఠమునదక్షుఁ డూరువుగలనను నారదుండు
నాభిఁ బులహుఁడు గర్ణములఁ బులస్త్యుఁడు త్వక్కున భృగువు హస్తమునఁ గ్రతువు
నాస్యంబువలన నయ్యంగిరసుఁడు ప్రాణమున వశిష్ఠుఁడు మనమున మరీచి
గన్నుల నత్రియుఁ గాఁ బుత్రదశకంబు లిగిరి,

§ భాస్కరరామాయణము-బాలకాండము.

వ॥ ...వశిష్ఠమునివరుండు బ్రహ్మతేజోమూర్తి వెలుఁగు నప్పుడు కెరలి విశ్వామిత్రుండు బ్రహ్మాస్త్రంబుసంధించి...

కం॥ బ్రహ్మాదులు మదిఁబొగడఁగ బ్రహ్మాండము విస్ఫులింగపంక్తులనిగుడన్
బ్రహ్మర్షివరునిమీఁదను బ్రహ్మాస్త్రము [illegible] బంనడి సేసెన్

మ॥ అటులేయంగఁ జటచ్చటత్ప్రకటఘోరార్చి [illegible]
స్ఫుటధూమావల విస్ఫులింగచయవిస్ఫూర్జత్ [illegible]
కటవేగంబున బ్రహ్మదండమును వీఁకం దాటిరాఁ బట్టి యు
ద్భటరోషంబునఁ జేర్చ మింగె ముని యా బ్రహ్మాస్త్రమున్ వీసుఁడై॥

కం॥ * మానసలగురుఁడువసిష్ఠుఁడు [illegible]కొని కావింప నెల్లకార్యంబులకున్
మానుంగలవాఁ డనవుడుఁ [illegible] నిమాటకలరెఁగౌశికుఁ గలమిన్॥

వ॥ అప్పుడు జనకుం [illegible] వసిష్ఠుండు చెప్పనిట్లను?

కం॥ ¶ సురలునుగంధర్వులు మునివ [illegible] ఫ [illegible] ని యా
సరసిజసంభవున [illegible] డన్

శా॥ బ్రహ్మంబైనతపంబు [illegible], నమహాత్మునకిన్ బ్రహ్మర్షిత్వమునైన

గీ॥ నిజతపోదీప్తి నెదియేని నిర్వహింప
శక్తుఁడై బ్రాహ్మ్యము నాత్మశరణఁ జూపె
అట్టి లోకాతిగప్రభావాఢ్యుఁడౌ వ
శిష్ఠునిం దోషి యంచని యనఁ గలఁడ! 47

సీ॥ వర్ణాశ్రమాచారవర్తనల్ దిగఁద్రొబ్బు
కలియుగాధిపుఁడై ప్రకాలనయ్యె
ధర్మసూక్ష్మంబును దగ గ్రహింపఁగ లేని
ధీరులు ధర్మాధికారులైరి
పాశ్చాత్యనృపవేష భాషాపలంబులై
నర్తించువా దేశవాసులైరి
స్వకులాభిమానమ్ము చాలినంతగ లేక
నటికంజవేషమువా ర్ద్విజులైరి॥

గీ॥ కాన నమున్న సాఁగడి కాలమయ్యె
స్వర్ణకృచ్చర్మకృన్మత్స్య జనుల కెల్ల
ఏల సంకరులనకుండు రింక వారు
బ్రాహ్మణులమనిమిండి కేడి వైదికులను 48

తే॥ బ్రాహ్మ్యమున్నను వలనొప్పి బ్రాహ్మణులకు
నొందఁజూచుచునున్నవా రొరులు దాని

బ్రహ్మపదమైన స్వర్గ నీకుండినన్ బ్రహ్మాండంబులు తత్తపోగ్నిశిఖలన్ భస్మంబు
లౌ నావుడున్ బ్రాహ్మణ్యుండగు బ్రహ్మ సంయమినిలింప స్తోమముల్గొల్వఁగన్
మ॥ చనుదెంచి భవత్తపోమహిమ విశ్వామిత్ర! బ్రహ్మర్షివై తనిశంబుం దపమింక నేల
యన బ్రహ్మం జూచి బ్రహ్మాత్మజుండును బ్రహ్మర్షియు నైన పుణ్యుఁడు వసిష్ఠుం
డిచ్చ నిక్కంబుగా నను బ్రహ్మర్షిపదుండవై తనక నే నమ్మన్ జగద్రక్షకా!
మ॥ అనుడున్ బ్రహ్మయు సర్వదేవతలుఁ గామ్యంబొంద రప్పింపఁ జయ్యన నేతెంచి
తపోమహత్త్వము నవంధ్యబొంద బ్రహ్మర్షివై తనుమానింపక మన్నఁ గౌశికుఁడు
నైయ్యంబొప్ప భక్తిన్ వసిష్ఠునిబూజించెఁ బ్రియంబుతోఁ జనిరి తోడ్తోనంత
బృందారకుల్

బ్రాహ్మణుండయి పుట్టుటే ప్రథమకష్ట
మందు వైదికుఁడై పుట్టుటధమమిపుడు 49

ఆ॥ † హారితుఁ డంబరీషుఁ డా యౌవనాశ్వుండు
క్షత్రియాన్వవాయజాతులంట
హారితగోత్రమంద యావిర్భవించుట
వలనఁగానఁ జేను బ్రాహ్మణుండ

తే॥ అవనియం దుండెదరుగాక యంబరీష
యౌవనాశ్వాదు లా క్షత్రియాన్వయముల
బ్రాహ్మణులలోన నాపేళ్లఁబరఁగువార
లెందుకనియుండఁగూడదో యిద్ది చెపుఁడు 51

ఆ॥ § హారితగోత్రమునకు నాంగిరసుండయ్యెఁ
బ్రథమఋషియతండు బ్రాహ్మణుండు
ఒక్కగోత్రమునకు నుభయకులస్థులు
నెట్లు ప్రవరులౌదు రిదియుఁ జెపుఁడు 52

ఆ॥ హారితాంబరీష యౌవనాశ్వాదులకరయ నాదిపురుషుఁడాంగిరసుఁడు
క్షేత్ర మొక్క వేళ క్షాత్రంబ యైనను బ్రహ్మఋషులె వారు పరిగణింప 53

క॥ * క్షత్రస్త్రీగర్భజులౌ పుత్రులె పెక్కండ్రు ఋషులు పూర్వయుగములఁ

---

† ర వ్యాస, † అంబరీష యౌవనాశ్వులు బ్రాహ్మణులకుఁబుట్టలేదు- వైదికులగోత్రముల ఋషులసంతతిలోనుంచి వచ్చినవికాఁబట్టి యంతమాత్రము బ్రాహ్మణులు కారు.

§ ఆశ్వలాయనశ్రౌతసూత్రే, ఉత్తరషట్కే షష్ఠాధ్యాయే, ఏకాదశీకండికా, హారితకుత్స పింగ శంఖ దర్భ హైమ గవానాం. అంగిరసాంబరీష యౌవనాశ్వేతి'
నిర్ణయసింధౌ గోత్రప్రవరనిర్ణయః 287 వ పే॥

అథ కేవలాంగిరసః- హరితానాం అంగిర సాంబరీష యౌవనాశ్వేతి,

* భాగవతము - నవమస్కంధము.

వ॥ విను మయ్యంబరీషునకు విరూపుండును కేతుమంతుండును శంభుండును నను వారు మువ్వురుకొడుకులందుఁ గేతుమంతుండును శంభుండును నను వారు హరింగూర్చి తపంబు సేయువారై వనంబునకుం జనిరి. విరూపునికిఁ బృషదశ్వుండును బృషదశ్వునకు రథీతరుండును గలిగి గమ్మహాత్మునికి సంతతి లేకున్న నంగిరసుఁడను మునీంద్రుం డతని భార్యయందు బ్రహ్మతేజోనిధులయిన కొడుకులం గలిగించె వారలుం

కాన మహర్షులు తమకన్యల కొకవేళ రజోదర్శనానంతరవివాహముల నాచరించియుండినను మనల నావివాహములఁ జేయవలదని చెప్పియున్నారు కాన నవి (మహర్షులాచరించినవి) మన కగ్రాహ్యములగుచున్నవి. మహర్షులు తాముచేసి యితరులఁ జేయవలదని చెప్పిన కర్మములలో మనకు మంచివి గాఁదోఁచినకర్మములను మనమనుష్ఠించిన దాన నేమి హానికల్గును? అని శంకింతురా? అటులేని రజస్వలావివాహములు మీకు మంచివని తోఁచినట్లయిన మాకుఁ జెడ్డవిగాఁదోఁచుచున్నవి. కానవానిని మేమాచరింపకున్న దోషమేమని మనముడిగిన మనసోదరు లేమిచెప్పుదురు? వారుచెప్పునదియిది.

"మీకు లోకజ్ఞానములేదు. పరదేశసంఘములతో మనదేశసంఘముల కన్యోన్యసంపర్కము దినదినాభివృద్ధినందుచున్నది. కొన్నియాచారములు మార్చుకొనకున్న స్వసంఘాభివృద్ధి గానేరదు. కాన మేముచెప్పినవివాహసంస్కరణము సమ్మతింపవలసిన" దని చెప్పవత్తురు. అటులేని మహర్షులాచరించినకర్మములలో రజోదర్శనానంతరవివాహములు మనసోదరులలోఁ గొంతమందికి మంచివనితోఁచి మన కిష్టములేకపోయినను నాచరించవలసినదని నిర్బోధించుచున్నారు. వాదమునిమిత్త మించుక సేపు రజస్వలావివాహములు వారియిష్టానుసారము మంచివని మన మంగీకరించినట్లు తలంచుకొందము. తలంచినతోడనే మనసోదరులలోఁ గొందఱు బయలుదేరి మాంసాహారము మహోత్కృష్టకార్యమనితలంచి యదివిడుచుటంజేసియే బలహీనులమై స్వసంఘసంరక్షణ మొందసమర్థులమైతిమని చెప్పుచు మన మది నింద్యమనివాదించినయెడఁ బూర్వకాలమున నగస్త్యుఁ డొకమేకపోతుమాంసము నంతను దానొక్కఁడే మెక్కినట్లు భాగవతమునందుఁ జెప్పఁబడియున్నదని చెప్పుదురు. ఆకథ యబద్ధమనుటకు వీలులేదుకదా. వారియిష్టానుసారము మనము మాంసాహారము నంగీకరించవలయునా? అంగీకరించితిమేని మఱికొందఱు సంస్కర్తలు బ్రాహ్మణక్షత్రియాదిజాతిభేదములను బాటింపక పరస్పరవివాహసంబంధములు గావించుకొనుట సంఘక్షేమమనితలంచి పూర్వమున శుక్రుఁడు దేవయానిని యయాతికిచ్చినకథను వర్ణించి యన్యజాతిసంబంధమును జేయుమందురు. చేయవలసినదేనా? చేసితిమనితలంచుదము. ఇఁకఁగొందఱుసంస్కర్తలు బయలువెడలి సురాపానముమంచిదనితలంచి పూర్వమున శుక్రుఁడు సుర సేవించినకథను వినిపించి మద్యపానము గావించుఁడందురు. అదిమనము చేయఁదగినదేనా? తగినదని తలంతము. మఱికొందఱుబుద్ధిమదగ్రగణ్యులు సంఘసంస్కారపరాయణులై మనసంఘమున సతికి బహుపతిత్వములేకుండుటచేతనే మనసంఘము క్షీణించుచున్నది. పూర్వ

కాలమున ద్రౌపది నేవురుభర్తలు వివాహమాడుదుమనిన ద్రుపదుండు సమ్మతింపని సమయమున ధర్మనందనుం డిట్లు చెప్పెను. "తొల్లి గౌతమవంశమునైన జటిలుండనుఋషి కూతురు తపఃప్రభావంబున నేడ్వురుఋషులకు నొక్కతె భార్యయయ్యెననియును, దాక్షాయణియనుమునికన్య ప్రచేతసులనంబరగిన పదుండ్రకు నొక్కతెభార్యయయ్యెనని యును కథలువినంబడు" నని చెప్పియున్నవాడు. ఇది గాక దినదినము మనసంఘమున విధవలసంఖ్య వృద్ధినందుచున్నది కాన నొకసతికి నైదార్గురు నేడ్గురుపదుండ్రసతులను జేసినచో విధవాత్వము మనదేశమునుండి మరుగిడ మొదలిడుటయే కాక యీవిషయమై మిక్కిలిశ్రమపడుచున్న శ్రీరావుబహద్దర్ కందుకూరి వీరేశలింగముపంతులు గారి మూపు పైనున్న భారమును గొంతదగ్గించి వార్ధక్యదశలోనున్న శ్రీవారి కీరూపముగానైనం గొంతసహాయముజేసినవారమగుదుముకదా యని చెప్పవత్తురు. ఈబోధను లోనం గావలసినదేనా? లేకున్న "ద్విపాదపశువులారా! నీతిలేనిశుంఠలారా!" యని పత్రికాముఖముల మనలంబిలిచి చెప్పకమానరు. వెంటనే గౌరవనీయులు బనర్జీలు దేరి "అకార్డింగ్ టుది హిందూశాస్త్రాస్" అని చెప్పుచుం బైనం జెప్పినవిషయములలో నొక్కొక్క దాని కొక్కొక్క కబ్బమునురచించి ప్రకటించి మించి యావెంటనే యిప్పటిరజస్వలా వివాహశాసనమువలెనే మాంసాహారశాసనము, వంశశాఖావివాహశాసనము, మద్య పానశాసనము, బహుపతిత్వశాసనము లోనగువానిని శాసననిర్మాణసభలో "మూ" చేయుచుందురు అది మొదలుకొని మనము "లాభిస్తే పాంజయస్తే పాం" ప్రారంభించి సిగ్గొయ్యమజ్రో యీశాసనములు మాసంఘమునకు హానికలిగించును గానం దొలంగింపుడని దొరలనమువారికి మొఱలంపుకొనుచుందుము. "చిచ్చాయెచిచ్చారు, గానంగా నందాయెనందాయెను" నన్నట్లు మన కృష్ణాంధ్రాదిపత్రికలయం జందాదారులు వృద్ధి యయ్యెడిసమయము మిదియేకదా. పోరాటముప్రాయనిపత్రికలనుగొనుటకు జనుల కారాటముండదుకదా. వీనికేమి గాని

జ్యోతిశ్శాస్త్రమీరజస్వలావివాహముల సంగీకరించుచున్నదా?

యనియడిగెదరా! సూర్యచంద్రులకు ఋజాగతియుండగా జ్యోతిశ్శాస్త్ర మీరా సమయము నంగీకరించదు. అంగీకరింపకపోంగా రజస్వలావివాహములు పూర్వకాలమున లేనట్లు తెలుపుచున్నది. చూడుడు. కాలామృతము ప్రథమబిందువునందు ప్రథమార్తవప్రకరణమున

'సంధ్యోపప్లవ సర్వపాతపరిఘా రిక్తామిమాద్వాదశీ
షష్ఠీసిష్టి విషావమాదిదివసా దుష్టర్క్షసంక్రాంతివి:

రంధ్రేందు స్థితనూజభర్తృగశుభా గోగానిశా తైధృతిః
సాపా క్రాంతిభసూత్రపావసతిః కన్యార్తవే దోషకృత్ ॥"

ఇందు భర్తయొక్క జన్మలగ్నమునకు ఎనిమిదవయింటఁ జంద్రుఁడుండగా భార్య రజస్వలయైనను, ఎనిమిటిజన్మనక్షత్రమునకు నేడవనక్షత్రము సమాప్తినక్షత్రమైనను నార్తవదోషము కలుగుచున్నదని వర్ణింపఁబడియున్నది. పూర్వము వివాహము కానిచోడల నేభర్తయొక్క జన్మలగ్నమున కెనిమిదవయింటఁ జంద్రుఁడుండగాసమాప్తిన నార్తవదోషము కలుగును? అని చెప్పవలయును; ఏభర్తయొక్క జన్మనక్షత్రమునకు నేడవనక్షత్రమందు సమాప్తిన రజోదోషము వచ్చునని చెప్పవలయును? ఇంతియు గాదు.

ముహూర్త దర్పణము 105 పుటను పూర్వాత్రయే యామ్యభుజంగధిష్ణ్యే తాంబూలతైలం సుసుమం హారిద్రాం, తద్భర్తృ సందర్శనమేవవర్జ్యం తాత్కాలికం శాంతి విధిం ప్రకుర్యాత్ ॥ పుబ్బపూర్వాషాఢ పూర్వాభాద్రానక్షత్రములందును, భరణ్యాశ్లేషానక్షత్రములయందును గన్య రజస్వలయైనఁ తాంబూలము, తైలాభ్యంజనము, పుష్పధారణము హారిద్రాలేపనము, భర్తృసందర్శనము వర్జించి తాత్కాలికమగు శాంతికర్మము నుజేయవలసినది॥ అనియున్నము ప్రథమరజస్వలయగుటకుఁ బూర్వము వివాహముకానియెడఁ బూర్వాత్రయాది దుష్టనక్షత్రములందుఁ బుష్పవతియైనకన్య యీశ్లోకమందుఁజెప్పఁబడినప్రకార మేభర్తసందర్శనము వర్జింపవలయును? ఈపభర్తృసందర్శనమునా? దీనిని మానసోదరు లంగీకరింతురా? అంగీకరింపరు. అటులేని జ్యోతిశ్శాస్త్రముసయితము సూర్యచంద్రులను బుజాగతియుండఁగా నీరజస్వలావివాహముల నంగీకరింపదని మనము సాటింపవచ్చును. ప్రత్యక్షశాస్త్రములలో జ్యోతిశ్శాస్త్రము మనప్రతివాదులకుఁ బ్రతికూలముగానున్నదని యిదివఱకు నిరూపించియున్న వారము ఇపుడు వైద్యశాస్త్ర మీవిషయమై యేమిచెప్పుచున్నదో పర్చించుకొందము.

సుశ్రుతము రజస్వలావివాహముల బోధించుచున్నదా?

బోధించుటలేదు. కాని త్రిలింగపత్రికాధిపతులు మొదలగుగొందఱు సుశ్రుతము రజస్వలావివాహములను బోధించుచున్నదని వ్రాయుచున్నారు. చూడుఁడు. త్రిలింగపత్రిక సంపుటము 2 సంచిక 1 "ప్రౌఢావివాహములు,, అనుశీర్షిక క్రింద "సునవైద్యశాస్త్రప్రకారమును బూర్వవైద్యశాస్త్రప్రకారమును, ఆధునికవైద్యశాస్త్ర ప్రకారమును, కనీసము 16 సంవత్సరములు రాకపూర్వము స్త్రీ తల్లియగుటకు అర్హురా

లు కాఁజేరను. తండ్రికి ఇరువదియైదుసంవత్సరములును దల్లికి పదియాఱు సంవత్సరములును రాకముందఁ బిండోత్పత్తియయ్యెనేని శిశువు గర్భములోఁజనిపోవును. బయటికివచ్చెనేని స్వల్పకాలములో మరణముఁజెందును. జీవించెనేని యావజ్జీవము రోగముపాలైజీవించును. „ ఊనషోడశవర్షాయా మప్రాప్తః పంచవింశతిం యద్యాధత్తే పుమాన్ గర్భం కుక్షిస్థస్సవిపద్యతే జాతోవాన చిరంజీవేత్ జీవేద్వా దుర్బలేంద్రియః తస్మాదత్యంతబాలాయాం గర్భాధానం నకారయేత్,, అని సుశ్రుతశారీరవాక్యముఁ బ్రమాణముగానిచ్చియున్నారు. ఈపుస్తకమునందు వీరువ్రాసిన యీశ్లోకమునేకాక సుశ్రుతసూత్రస్థానములోని „పంచవింశే తతోవర్షే పుమాన్నారీతుషోడశే, సమత్వాగతవీర్యౌతౌ జానీయాత్కుశలోభిషక్,, అనుశ్లోకమునుగూడ శ్రీదయానంద సరస్వతీస్వాములవారు సత్యార్థప్రకాశమునందును శ్రీమ దార్యనారాయణమూర్తిగారు 28-1-15 తేదీగల ఆంధ్రదినపత్రికను „వివాహవిధివిచ్ఛేదన" మునందును, గౌరవనీయులగు వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు „మ్యారేజిఆఫ్టర్‌ప్యూబర్టీ,, (Marriage after puberty) యనుగ్రంథమున 78వపుటను బ్రమాణములుగా గ్రహించియున్నారు. ఈశ్లోకములను బ్రమాణములుగాఁ గ్రహించుటలో వారియభిప్రాయమేమో బోధపడకున్నది? బాల్యమునందున్న పడఁతికి గర్భాధానము చేయఁగూడదని చెప్పెడివచనములఁజూపి బాల్యమునఁ గన్యలకు వివాహములఁజేయవలదనుచున్నారు. ఇదేమివింత. పెద్దపెద్దపేరులఁబెట్టుకొని సంఘసంస్కారులమని బయలుదేరి వివాహమునకును, గర్భాధానమునకును గలభేదమును దెలిసికొనకయే గ్రంథములరచించుటకును, వ్యాసములవ్రాయుటకును, గడంగుటఁజూడఁ జాల వ్యసనకరముగానున్నది. ఒకవేళ వివాహదీక్షలో నాలుగవదినమందు సూత్రమేయుండఁగని మనపురోహితులు గర్భాధానసంస్కారము జరుపుటఁజూచి, దీనింబట్టి పూర్వకాలమున గర్భాధానము జరుగుచుండెడిదని తలంచి వివాహమునాఁటికిఁ గన్యరజస్వలయై యుండెనియెడల నాలవనాఁటిరాత్రికిజరిగెడి గర్భాధానమున కడ్డురాలుకాదనితలపోసి సుశ్రుతమునందు బాల్యమున గర్భాధానమునిషేధించెడి యీశ్లోకములను బ్రమాణములుగాఁ గొనియుందురా! అటులేని వివాహదీక్షయందు గర్భాధానసంస్కారము జరుపవలెనని యాపస్తంబాదిసూత్రములందుఁ జెప్పఁబడలేదనియు నట గర్భాధానఖండను లోవలనున్న మూఁడుమంత్రములమాత్రమే జపింపవలయునని యున్నదనియు, నది తెలియనిపురోహితులు నాఁడుగ

ర్భాధానఖండన నేకరువు పెట్టుచున్నారనియు, దానింగని మనసోదరులు గర్భాధాన మని భ్రాంతిపడి పూర్వకాలమున రజస్వలా వివాహములే జరుగుచుండెడివని వాదింపమొదలిడిరనియుఁ గాన నిది యనుచితము కాదనియు, మేమిదివఱకు "రజస్వలావివాహములు సూత్రానురోధములా" యనుశీర్షిక క్రింద విశేషముగా విన్నవించియున్నాము. కాన సంశయముగలవార లామూరల జదువుకొందురు గాక!

వీరు తెలిసియో తెలియకయో రజస్వలావివాహములు మంచివని చెప్పి యామాటను నిలుపుకొనుటకై మంత్రముల కపార్థములఁ గల్పించియు స్మృతివచనములకు విరుద్ధాన్వయములఁ జేసియు, సూత్రములపై కుయుక్తివాదములఁ గావించియుఁ గొంతపోరాడియుఁ బూర్వాచారపరాయణులైన పండితులను మెప్పించలేక యిపుడు మోసమునకు దిగి యిందునం గాని కృతార్థులము కామని యెంచి సుశ్రుత శారీరమందు వివాహమును బోధించుచున్న యీ "అథాస్మై పంచవింశతివర్షాయ ద్వాదశవర్షాం పత్నీ మావహేత్॥ "ధర్మార్థకామప్రజాః ప్రాప్స్యతీతి" అను సూత్రమును మూలనెట్టి చిన్నతనములో గర్భాధానముఁ జేయరాదను తరువాతి "ఊనషోడశవర్షాయాం" యను ప్రమాణములను జూపి బాల్యవివాహములఁ జేయరాదని వాదించుచున్నారు. ఏమి! వీరి సాహసము! ఇరువదియైదు సంవత్సరములు కలవానికిఁ బండ్రెండేండ్ల భార్యను జేయవలసినది వాఁడు పితృఋధర్మార్థకామప్రజలను బొందుచున్నాఁడు. అని పైసూత్రార్థము. ఇట్లుండఁగా మనసోదరులు సంఘసంస్కారులమని బయలుదేరి స్వాభిమానపరులై శాస్త్రవిరుద్ధాచారమును సంఘమున నెలకొల్పిన యెడ దానివలనఁ గలిగెడిహాని సాంఘికులందఱు ననుభవింపవలయును గదా. ఆహానికి మూలకారకులు మనసంస్కారసోదరులగుటకు సంశయము లేదు. సంఘమునకు హానిఁ జేయువారు సంఘసంస్కారులని యెట్లనిపించుకొనఁగలరు? మనసోదరులీ రజస్వలావివాహముల నైదారింటిని జరిపిరో లేదో యపుడే యీయనాచారవిషవృక్షము సంఘనిర్మూలకవిషఫలములఁ గొన్నిటిని నొసంగియున్నది. ఈఫలములను నిండి "స్వయంవరవివాహములను గూర్చి" వ్రాయుచోటఁ బ్రదర్శించియున్నవారము. అటఁ జూడఁగలరు. సుశ్రుతశారీరముపై "అథాస్మై పంచవింశవర్షాయ ద్వాదశవర్షాం పత్నీ మావహేత్" అను సూత్రముతో బాల్యవివాహముల బోధించుటయే కాక ప్రథమార్తవ ప్రకరణమందును గర్భాధానప్రకరణమునందును వానిని బలపఱచియున్నది. కాని యీసుశ్రుతమును గడిగి గాలించినను రజస్వలావివాహమును బోధించెడివాక్యము మనకుఁ గన్పడనేరదు. చూడుఁడు శారీరస్థానము 19 వ పుట. "దర్భసంస్తరశాయినీం కరతల

శరావస్నాన్యతమభోజినీం హవిష్యాం త్ర్యహాం భర్తుః సంగత్యజేత్॥ ఇందులకు హిందీ యనువాదము నిటుముందు వ్రాసి తెలుఁగర్థమును నిచ్చెదము «రజస్వలా స్త్రీకో తీన్ దిన్ శరాకిసబ్జాపర్ సోనా, అధుర్ హాథేలీ యామిట్టీకే బర్తన్ యాపత్తేంకిపాతర్ ఇస్మెసెకిసీ మెగఖ్ కర్ హవిష్యాన్న (చావల్ ఆది) అన్న ఖానా చాహియే ఔర్ పురుషసే బహుత్ హీ బచానా ఖానా (దర్శన్ తక భీ నహీ కరానా చాహియే) అనఁగా దర్భ శయ్యయందు శయనించినదియు హస్తమునందుఁగాని మూఁకుటియందుఁగాని యాకు నందుఁగాని హవిష్యమును భుజించునదియు నగుకన్యను రజస్వలయైయున్న మూఁడుదినములు భర్తనుండి కాపాడవలసినది (భర్తృదర్శనముకూడఁ జేయరాదు) ఆర్యులారా! రజస్వలయైయున్న కన్నె కదివఱకు వివాహమే కానియెడ నా మూఁడుదినములు భర్తృదర్శనముగూడఁ జేయకుండునట్లు గాపాడవలసినదని సుశ్రుతము చెప్పియున్నదే! ఏభర్తనుండియును మాకన్యను గాపాడవలయును ? ఇదిచదివినపిదప నెవఁడైన సుశ్రుతము రజస్వలావివాహమును బోధించునని కాని పూర్వకాలమున రజస్వలావివాహము లున్నవని కాని వాదించుటకు సాహసించునా? ఇంతియగాదు. ఆవెంటనె «తతః శుద్ధస్నాతాం చతుర్థేహని అహతవాసస మలంకృతాం కృతమంగళస్వస్తివాచనాం భర్తారం దర్శయేత్, తస్యాస్యహేతోః» ఇందులకు హిందీ యనువాదము «ఫిర్ చౌథేదిన్ శుద్ధస్నానకరాకే అహతవస్త్ర (సాడీ) పహన్ కర్ ఆభూషణధారణకరాకే మంగళపాఠ స్వస్తివాచనకరాకే పీఛే, భర్తాకాదర్శన్ కరావే ఇస్కా కారణ్ క్యాహై'' అనఁగా రజస్వలయైనకన్య నాల్గవదినమున శుద్ధస్నానముచేసి శుద్ధవస్త్రాభరణాదుల ధరించి చేయఁబడిన మంగళపాఠస్వస్తివాచనముకలదై యున్నపిదప నాకన్యకు భర్తనుఁ జూపింపవలసినది. కారణమేమనఁగా'' అని సుశ్రుతము చెప్పి ప్రశ్నించుచున్నది. ఇందురజస్వలయైనకన్య నాల్గవదినమున శుద్ధస్నానముచేసి యలంకృతయై భర్తను దర్శించవలయునని కలదుకదా. కన్యక రజస్వలయగునాఁటికి వివాహమే కానియెడ నాల్గవ దినమున నేభర్తను దర్శించవలెను? కన్యల కెప్పుడు రజస్వలలు కాకముందె వివాహము చేయుట చాలమంచిది. వారు ప్రథమరజస్వలలై యామూఁడుదినములు పురుషసందర్శనము లేకయుండి స్నానముచేసి యానాఁడు భర్తృసందర్శనముచేయవలయునని మనసుశ్రుతము చెప్పినమాట వింటిరికదా. నాఁటిదినమున నెటువంటిపురుషుని వారుకాంతురో యటువంటి పుత్రులను గాంతురని మనశాస్త్రములు నొక్కి చెప్పుచున్నవి. స్త్రీలు రజస్వలలై యున్నప్పుడు వారిమానసమును గామము మిగులబాధించుచుండును.

అందువలనఁ బురుషునిఁ గాంచిన మానసికవ్యభిచారము తప్పక కలుగును. దానివలన నా పెయందుఁ గలిగిన సంతానమునకు నపవిత్రత కల్గును. పురుషుని మానసికవ్యభిచార మటువంటిది కాదు. దానివలనఁ గలిగెడు నష్ట మతఁ డొక్కఁడె పొందును. స్త్రీ మానసిక వ్యభిచార మామె సంతతికిఁ గళంకముఁ గల్గించును. అది యంతటితో నంతరించక తరతరములు వచ్చుచుండును. ఈవిషయమును గూర్చి యిందే "స్త్రీసంరక్షణ" మను శీర్షిక క్రింద విపులముగాఁ బ్రస్తావించియున్నారము. ముందటఁ జదువఁగలరు. స్త్రీ మానసికవ్యభిచారము సంతానమును గళంకితముఁ జేయునను మాటకు నొక చిన్న కథ కలదు. దానిని వినిపించెదము వినుఁడు. తొల్లి నొక బ్రాహ్మణయువతీలలామ రజస్వలయై శాస్త్రవిధిననుసరించి యామూఁడు దినములును బురుషసందర్శనము నీయని నాలవనాఁటి యుదయమున స్నానమొనర్చి తలఁ దుడిచికొని పతిదర్శనము గావింప నుద్యుక్తయై యున్నతఱి నాయింటి పెరటివెనుక నున్న చిన్నవీధిని నొక కడజాతివాఁడు పోవుచు నాయన్నులమిన్నకుఁ గనుపించెనఁట! వానిం గని యాసాధ్వీమణి పతిదర్శనమునకు ముందుఁ బరపురుషదర్శనమయ్యెనని వ్యసనమును బొందియుఁ జేయునదిలేక యూరకుండెనఁట. దైవగతి నామానవతి యామాసమున గర్భమై యది క్రమముగా నభివృద్ధిఁ జెంది మతిమంతుఁడగు సుతుఁ డుదయించెనఁట. పిదప నాదంపతులా బాలునికి గర్భాష్టమమున నుపనయనము గావించి గురుకులవాసమున కంపిరఁట! పిదప నాతఁడు సకలవేదవేదాంగములను బఠించి జంతుభాషలను గూడ గ్రహించి గురుదక్షిణను సంపాదింప గురుననుమతివడసి యొక భూపాలుని దర్శింపఁబోవుచు రాజవీధి నరుగునవసరమున ఖర మొకవైపునను దానిపిల్ల మఱియొక ప్రక్కను నుండుటను గని తాను ద్విజుఁడు కాన వానినడుమఁ బోనొల్లక యొక చిన్న ఱాతినిఁ గొని యాపిల్లను బెదరించిన నది తల్లికడకుఁ బోవఁ దానాప్రక్కనుండి పోవచ్చుననియెంచి యట్లుచేయ నాతనిచేతినుండి యాఱాయి జాఱి గాడిదపిల్లపైఁ బడెనఁట. చప్పున నది తనతల్లికడకుఁ జని బ్రాహ్మణుఁడు తనను ఱాతితోఁ గొట్టినాఁడని వినిపించి విలపింపఁ దల్లి యాపిల్లతో నిట్లనెనఁట. "అమ్మా! బ్రాహ్మణుఁ డెప్పుడును గాడిదెను ఱాతితోఁ గూడఁ గొట్టఁజనదు. వీఁ డసలు బ్రాహ్మణుఁడు కాఁడు. చండాలాంశ సంభూతుఁడు. కావుననే నిన్నుఁ గొట్టియున్నవాఁడని యోదార్చెనఁట. ఆబ్రాహ్మణుఁడు జంతుభాష యెఱిగినవాఁడు కావున నదివిని తనజననస్థితినిఁ దలపోసి ముందుకుఁ బోనొల్లక తనయింటికరుగుదెంచి వ్యసనముతో ముసుఁగు వెట్టుకొని పరుండియుండెనఁట. అంతట నాబాలునిజనని చాలదినములకు వచ్చిన తనతనయుని గనుగొని

మూదమున వన్నపానీయాదు లమర్చి భుజింపరమ్మనిపిలువ నాకు భోజనంబువలదని ప్రత్యుత్తరమిచ్చెనఁట. అదేమని తల్లి గ్రుచ్చిగ్రుచ్చియడుగ నపు డాబాలుఁ డిట్లు చెప్పఁదొడఁగెనఁట. అమ్మా! నిన్నడుగరానివిషయ మొకటి యడుగవలసివచ్చినది. దానికి నీ వలుగక ప్రత్యుత్తరమిచ్చెదవేని భుజించెద, లేకున్న భుజింపనని చెప్పెనఁట. అదివిని తనయా! నీకుఁ జెప్పరానిదొకటియుండునా! అదియేదైనను దాపక చెప్పెద నడుగుమనెనఁట. అపుడాతనయుండు సంతసించి తల్లీ! పరమపతివ్రతాశిరోమణివని నమ్మియున్న నేను నిన్న నిన్నుగూర్చి ఖరముపలికినపలుకునువిని విచారసాగరమున మునిఁగి యిందలి యాథార్థ్యమును దెలియఁగోరవచ్చితినని యాకథను (సకృత్స్నా)ముగా వినిపించెనఁట. అదివిని యాపతివ్రతాశిరోమణి తనయా! నీవు తలఁచినట్లు నేను పతివ్రతనేకాని నాకడుపునఁబడినమాసమున ఋతుమతినై స్నానముఁజేసి నీజననునిదర్శింప నున్న నాకుఁ గడజాతివాఁడుకనుపడెను. దాన మానసవ్యభిచారముసంభవించినది. అందున నీజననమునకుఁ గొంత కళంక మేర్పడినది. ఇందులకు వేదమందుఁజెప్పినప్రాయశ్చిత్తమును జేసికొనుము. చేసికొనిన నది తొలఁగిపోవును. లేకున్న నాదోషము పుత్రపౌత్రపారంపర్యముగాఁ గూడియుండునుగాని విడిచిపోనేరదు. పిదప నాతఁడు తల్లియానతిఁ బ్రాయశ్చిత్తముఁజేసికొని పవిత్రుఁడయ్యెనఁట ఈప్రాయశ్చిత్తవిషయముఁ గూర్చి స్త్రీసంరక్షణమను దానిక్రింద విపులముగాఁ బ్రతిపాదింపఁబడియున్నది. కాన నటుఁబఠించుదురుగాక.

ఈకథనువినిన మనసోదరులు వెంటనే గాడిదెమాటలను మనుష్యుఁడు తెలిసికొనినాఁడనుకథను బుద్ధివిహీను (నాన్సెన్సు)లగు పూర్వాచారపరాయణులు నమ్మిన నమ్ముదురేమోకాని యింత యింగ్లీషుభాషా సంస్కారమునుబొంది సంస్కారులై యున్నవా రిన్నటికిని విశ్వసింపరని యనకమానరు. కాన వారికివిశ్వాసముకలుగుటకై యిటువంటి యాంగ్లేయ దంపతీకథావృత్తము నొసంగి వీనులకు విందుఁగావించెదము.

శ్రీయుత సర్-టి-ముత్తుస్వామి అయ్యర్ గారు చెన్నరాజధాని ప్రధానన్యాయస్థానాధిపతులుగానున్నప్పు డొక తెల్లదొరసానికి నల్లనిసుతుఁ డుదయించెనఁట. ఆపిల్లవానినిగని తెల్లదొరగారు తనసతీమణియెడ సంశయమునుబొంది భార్యను బరిత్యజించిరఁట. ఏదోషమెఱుంగని యాసతీతిలకము పతివియోగమునకు దుఃఖించియున్న తన్న్యాయాధిపులకడఁ దనను దనపతి గ్రహించునట్లుచేయుఁడని యభియో-

గపత్రిము నివేదించెనఁట. ఆయభియోగమున్ను విచారింపవలసిన న్యాయాధిపులలో నొకరుగా శ్రీముత్తుస్వామయ్యర్ గారేర్పడిరఁట. శ్రీవారా దొరగారి భృత్యులను ప్రత్యేకముగా విచారించి యాసాధ్వీమణియందు జారత్వములేదని తెలిసికొనియు బాలుఁడు దొరగారి పత్నియందు జాలినంత పాత్ర్యము గలిగియుండుటచే నేమియుఁ జేయనేరక తాము హిందువులుగాన పతీపతివియోగమును దీర్మానింపనొల్లక మిక్కిలి యోజించి సంతానోత్పత్తిశాస్త్రములను (సుశ్రుతశారీరస్థానాదులను) జూచి కారణమును గనిపెట్టి దొరగారిని రప్పించుకొని మీ సదనమును జూడవలయునని కోరికగలదు. చూపఁ బుడని కోరియందులకు వారు సమ్మతింప నటకరిగి శయనాగారమున శయ్యకు నెదురుగ గోడపైన నుర్పఁబడియున్న సిద్ధిదంపతుల పెద్ద ఛాయాపటములను గని కారణముఁగనిపెట్టితినని సంతోషించి న్యాయస్థానమునకుఁ వచ్చి "మీసతీతిలకము పతివ్రతాశిరోమణియనియు, సుపుత్రుఁడు నల్లవాఁడుగనుదయించుటను మీరు సంశయించిన కారణము కాదనియు మా వైద్యశాస్త్రములందుఁ జెప్పఁబడినట్లు ఋతుకాలమున నీయము సిద్ధివాని విగ్రహమును గనుగొనుటయే యనియు నీ మెను గ్రహించుట ధర్మమనియు సప్రమాణముగను సయుక్తికముగను దీర్పుచేసి నా దంపతులు పరమామోదముం బొంది భాగ్యమునను జీవితకాలమును సుఖముగ గడపిరను కథను సంపన్నగృహస్థునివలన విని మే మిద్దాని వినిపించినపుడెల్ల వినిన పలువురు దాక్షిణాత్యులు సంపన్నగృహస్థులు ఆథ్యమని చెప్పుచువచ్చిరి. ఈకథాంశములను స్థిరీకరించుచున్న సుశ్రుతములోని యీదిగువనుదాహరించిన శ్లోకము మీరు పఠింతురేని మీ హృదయములో నేమాత్రమైన సందేహమున్న నది నివారింపఁగలదు. ఇది వినుఁడు. "పూర్వం పశ్యే దృతుస్నాతా యాదృశం నరమంగనా, తాదృశం జనయేత్పుత్రం భర్తారం దర్శయేదతః" ఋతుస్నానముచేసినకన్య యెటువంటివానిని ముందుగఁ జూచునో యటువంటి పుత్రునిఁ గనుచున్నది. కాన నీకారణమువలన భర్తను ముందుగాఁ జూడవలసినది, అని చెప్పియున్నది. కన్య రజస్వలయగుటకుఁ బూర్వము వివాహముకానియెడ నేభర్తనుజూచి యెటువంటిపుత్రునిఁగనునని సుశ్రుతము చెప్పినది?

ఇఁక గర్భాధానప్రకరణమం దేమిచెప్పఁబడియున్నదో చూతము లఘ్వాశ్వలాయనస్మృతి 158వ పుట "గర్భాధానం ద్విజః కుర్యాదృతౌ ప్రథమ ఏవహి, చతుర్థదివసాదూర్ధ్వం పుత్రార్థీ దివసే సమే" అనఁగా ద్విజుఁడు ప్రథమర్తువునందే నాల్గవదినముతరువాత పుత్రార్థియగునేని సమదినములయందు గర్భాధానముఁ జేయవలసినది" అని చెప్పియున్నది. ఇందుఁ బ్రథమర్తువునందె గర్భాధానము చేసికొనవలసినదని చెప్పఁబడియు

న్నది. సుశ్రుతము ప్రథమర్తువైన తరువాత భార్యాభర్తలు నెలదినములు దిగువఁ జెప్పిన విధానము ననుసరించి బ్రహ్మచర్యమునునడిపి యావెంటనె గర్భాధానముచేసికొనవలసినదని పలుకుచున్నది. చూడుఁడు శారీరస్థానము 20వపుట "తతోపరాహ్ణే పుమాన్ మాసం బ్రహ్మచారీ సర్పిస్స్నిగ్ధః సర్పిఃక్షీరాభ్యాం శాల్యోదనం భుక్త్వామాసం బ్రహ్మచారిణీం తైలస్నిగ్ధాం తైలమాషోత్తరాహారాం నారీ ముపేయా ద్రాత్రౌ"

సామాదిభిర్విశ్వాస్య వికల్పైవ్యనం చతుర్థ్యాం షష్ఠ్యా మష్టమ్యాం దశమ్యాం ద్వాదశ్యాం చోపేయాదితి పుత్రకామః" అనఁగాఁబుత్రేష్టిచేసికొనినతరువాత నపరాహ్ణకాలమున నొకమాసము బ్రహ్మచర్యవ్రతమును బూనినవాఁడై ఘృతాక్తశరీరుఁడగుచు ఘృతక్షీరములతోఁగూడిన శాల్యన్నమును భుజించి తనవలెనె మాసము బ్రహ్మచర్యవ్రతమూనినదియుఁ దైలాభ్యక్తతనువుగలదియుఁ దైలమాషోత్తరాహారయు నగు నారీమణిని రాత్రియందు నాలుగాఱునిమిదిపదిపండ్రెండుపదునాలుగుపదునాఱులోనగుసరిదినములయందుఁబుత్రార్థియగువాఁడు గూడవలయును. అనియర్థము అయ్యలారా! ఋతుమతియగుటకుఁబూర్వమె వివాహముకాని యెడ ఋతుస్నాతయైనసతితోఁ బుత్రకామేష్టిచేసికొని యామధ్యాహ్నమున మాసము బ్రహ్మచర్యవ్రతమునుబూనియటుపైసరిదినములందుఁ బుత్రార్థియగువాఁడు గర్భాధానముచేసికొనవలసిన దేభర్త? శివశివా! ఇదెక్కడివాదము. మనుస్మృతివలెనె సుశ్రుతమును బాలికకుఁ బండ్రెండేండ్లలోపలనె వివాహముచేయవలసినదని చెప్పి యది రజస్వలయగుటకుఁ బూర్వమెయని ప్రథమార్తవగర్భాధానప్రకరణములతో నిరూపించియున్నది. ఇట్లుండఁగా మనసోదరులు "తాముపట్టినకుందేటికి మూడే కాళ్లు" అన్నట్లు పూనినవివాహసంస్కరణమును నెట్లైన నెగ్గించుకొన వలయునని యెంచి బాల్యమున గర్భాధానమునునిషేధించెడి వచనములనుజూపి యావచనములకు వెనుకనున్న బాల్యవివాహబోధకవాక్యములనుజూపకయె సుశ్రుతము బాల్యవివాహములను నిషేధించుచున్నదని చెప్పుచున్నారు. ఇంతకంటె వంచనకార్యము మఱియొకటియుండునా? దీనింబట్టి పూర్వాచారపరాయణులలోని యశ్రుతుఁడగువాఁడు సుశ్రుతము రజస్వలావివాహములబోధించుచున్నదని విశ్వసించునుకాని మఱియొకఁడు నమ్మజాలఁడు.

కాలానుసారముగా వేదశాస్త్రములను బరివర్తనముచేయరాదా?

ఏకాలముననో యేకాలమునకుఁదగినట్లుగనో యెవ్వరిచేతనో వ్రాయఁబడిన మీరింతవఱకుఁజెప్పిన శ్రుతిస్మృతిపురాణేతిహాసాదిగ్రంథములను నీయిరువదవశతాబ్దమున విదేశీయ సంపర్కముకలిగినతరువాతఁగూడఁబ్రమాణములుగాఁబెట్టుకొని కాలానుసారముగా నాచారములమార్చుకొనుట కిష్టపడక తాతలనాఁటియాచారములనే యాచరింపవలెఁగాని

నవీనాచారములుకూడవని పట్టుఁబట్టుట యుచితముకాదని కొందఱుబుద్ధిమంతులు చెప్పుచున్నారు. కాని వీరు చెప్పునట్లు శ్రుతిస్మృత్యాదులనుమార్చుటకు వలనుగాదు. అందు శ్రుతులనుగూర్చి పరాశరమహర్షి యిట్లుచెప్పియున్నవాఁడు. "నకశ్చిద్వేదకర్తాచ వేదంశ్రుత్వా చతుర్ముఖః, తథైవ ధర్మాన్ స్మరతి మనుఃకల్పాంతరేంతరే" వేదమునకుఁ గర్త యొకఁడును లేడు. ఆవేదమును బ్రహ్మ విని యతఁడు మనువునకును జెప్పెను. అట్లె పరంపరగ వచ్చుచున్నది. మనువు ప్రతికల్పమునందును వేదధర్మములను స్మరించుచున్నాఁడు. అని చెప్పుటచే వేదవేద్యుఁడగు పరమేశ్వరునివలెనే వేదమును త్రైకాలికాబాధ్యమై నిత్యమై యున్నదని విశదముగుచున్నది! ఈశ్వరునికి మార్పుకలిగిననాఁడే వేదములకును మార్పుగలుగును. కాన దీనివలన వేదము లపౌరుషేయములని తేలినది. ఈవిషయము బలపఱచుచున్న శ్రీవివేకానందస్వాములవారి వాక్యములను బ్రిబుద్ధభారతసంపుటము 18 సంచిక 198 జనవరి 1913దానిలోనుండి వ్రాయుచున్నారము. "Unpublished notes of a lecture delivered by the Swami VVivekananda at the unitarian church February 28th 1900. "The vedas are in fact, the oldest sacred books in the world. Nobody knows anything about the when they were written or by whom................The religion of the vedas is religion of the Hindus, and the foundation of all oriental religions, that is all other oriental religions are offshoots of the vedas; all eastern systems of religions have the vedas as authority,, దీనివలన వేదములు జగత్తులోపల మిక్కిలి ప్రాచీనములనియు పవిత్రములనియు నివి యెవరివలన రచింపఁబడినసంగతి గాని యేకాలమునఁబుట్టినసంగతి గాని తెలియదనియు హిందూమతములన్నియు వేదమూలములనియు, నేష్యాఖండవాసులకుఁగూడ నివియే ప్రధానములనియు బ్రమాణములనియుఁ దెలియుచున్నది. మఱియు వేదములోనిమతమే హిందూమతమనిగూడఁ దెలియవచ్చినది. ఇట్లె ఖండాంతరపండితులును వ్రాసియున్నారు. దీనింబట్టి శ్రుతులనుమార్చుటకు మన మెన్నటికినధికారులముకామని తెలియవచ్చినది. శ్రుత్యర్థప్రతిపాదకములు స్మృతులుం, కాన శ్రుతులవలెనే వీనికినిమార్పుఁజెందెడియవస్థ లేదు. ఈవిషయమయి పరాశరమాధవీయమునందు రెండవపుటను. "శ్రుతింప

శ్యంతిమునయః స్మరంతిచ తథాస్మృతిః, తస్మాత్ప్రమాణముభయం ప్రమాణైఃప్రమితంభువి, యోవమన్యేత తేమూలే హేతుశాస్త్రాశ్రయాద్ద్విజః| ససాధుభిర్బహిష్కార్యో నాస్తికో వేదనిందకః" అనఁగా మునులు శ్రుతినిగని స్మరించుటచే స్మృతి యగుచున్నది. అందువలన రెండును ప్రామాణికులచేఁ బ్రమాణముగా నిర్ణయింపఁబడినవి ఆరెంటి నవమన్యించు తర్కశాస్త్రమునను సరించి నిరసించుచూ వాఁడు పండితులచే బహిష్కరింపఁదగినవాఁడు నాస్తికుఁడు, వేదనిందకుఁడు నగుచున్నాఁడు కాఁబట్టి శ్రుతులవలెనె స్మృతులును బహుసమ్మతములై మార్పుటకు వీలులేని ప్రమాణములగుచున్నవి. ఇదిగాక స్మృతికర్తలు తమస్మృతులందు శ్రుతివిరుద్ధములగు విషయము లుండవనియు నుండిన నవి ప్రమాణములు గావనియు వారి ప్రతిజ్ఞాపూర్వకముగాఁ దెల్పియున్నవారు. కాన శ్రుతివిరుద్ధవచనములు స్మృతులందుఁ గనఁబడిన వానినిగదా మనము మార్చుకొనవలసినది. లేనియెడల మార్చుకొనవలసిన యావసరమేమి ? శ్రుతివిరుద్ధ స్మృతివచనములను మనముఁ గనఁబఱిచియున్నారా? లేదు. కాన నవియుఁ బ్రమాణములె శ్రుతిస్మృతుల కనుకూలములు గానున్న సూత్రములు పురాణములు నితిహాసములు వేయేల! మనసంఘసంస్కారులు చెప్పెడివాక్యములుగూడ మనకుఁ బ్రబలప్రమాణములగుచున్నవి. ఇందులకు సందియము లేదు. ఇట్లు చెప్పఁగానె మీరు చెప్పినరీతిగా శ్రుతులుబ్రహ్మముఖోద్భవములని తలఁచెడి పిచ్చికాలము పోయినది. ఆయా కాలములకుఁ దగినట్లుగ వ్రాసిన శ్రుతిస్మృతిసూత్రపురాణాదిగ్రంథముల నమ్మెడివాఁ డీకాలమునఁ గానరాఁడుకాన వానినెల్ల నొకమూలఁ బెట్టి ప్రకృతకాలానుసారముగా ధర్మములు మార్చుకొనక తప్పదని యు, లేకున్న సంఘము క్షీణించునని యుఁ గొందఱుధీమంతులు వాదించుచున్నారు. వారి యభిప్రాయము వారియిష్టానుసారముగా శ్రుతిస్మృత్యాదిగ్రంథముల నొకమూలఁ ద్రోసివేసితిమి యనుకొందము. నాశనోన్ముఖమైన సంఘము నుద్ధరించుకొనుటకు మన మెవరివాక్యములను నమ్మి నడువవలయునని యడిగిన మనసోదరు లేమి చెప్పఁగలరు? ఒకరు చెప్పినట్లు మనము నమ్మనేల? మన కీశ్వరుఁడు బుద్ధి యిచ్చియుండలేదా! ఆబుద్ధితో నుచితానుచితకార్యములను యోజించి యుచితకార్యముల నవలంబించి యనుచితకార్యములఁ బరిత్యజించిన సంఘము బాగుపడునని చెప్పెదరా? అట్లులేనిఁ బూర్వాచారపరాయణులగు నవీనాచారపరాయణులకును భగవంతుఁడు బుద్ధిని బ్రసాదించియున్నవాఁడు, గాన, వారిబుద్ధికి మంచివని తోఁచినమాటలను వారు చెప్పుచున్నారుకదా అప్పు డెవరివచనము ననుసరించినను వలయును? మేము సంఘమును జక్కఁజేయువారము గాన మామాటలు పాటించవలసినదని

సంస్కారులు చెప్పితీరుదురు. ఆవెంటనె పూర్వాచారపరాయణులును మేమే సంఘమును జక్కఁబెట్టుకొనువారము. మీరుకారు. మామాటలె మీరు పాటించవలసినదని చెప్పఁజొత్తురు. అపు డెవరిమాటలననుసరించి సంఘము ప్రవర్తింపవలయును? అధికజనాభిప్రాయముననుసరించి సంఘము నడువవలయునని చెప్పుదురా? అటులేని మనసోదరులు పూనియున్న వివాహాదిసంస్కరణములకుఁ బునరావృత్తిరహిత శాశ్వతసుఖనివాసముగు పరమపదమె గతియని మనము చెప్పవచ్చును. ఆదెమన? ఇపుడు రజస్వలావివాహము లుచితములనివచ్చెడితీర్మానములు నూటికి రెండును (ఇవి యనుసంశయములె) నవి కూడవనివచ్చెడితీర్మానములు నూటికి 98 యును నైయున్నవి. దీనింబట్టి సంఘసంస్కారులుపూనిన సంస్కరణములకు నధికజనాభిప్రాయ మెపుడులభించును? ఎన్నఁడ సనాతనములైన శ్రుతిస్మృతిసూత్రపురాణేతిహాసాదిప్రమాణగ్రంథములపతనము మనసంఘమున స్వరూపనాశనముఁబొందునో యానాఁడు మనసోదరులకధికజనాభిప్రాయము లభించును. అంతవఱకు లేదు.

సంస్కర్తలు రజస్వలావివాహములు యుక్తియుక్తములని సాధించిరా?

అదిమాత్ర మనుమానమె. కాని వారు ప్రతివాదమునకు యుక్తియె ప్రధానముగాఁబెట్టుకొని వాదించుచున్నారు. ఈవిషయము వారివలన నిరూపింపఁబడియున్నది. ఈయుక్తివాదములను వాదించువారు పలువురుగలరు. వారిలో నెవరెవరివాదము లెవి ప్రమాణములుగా మాకుఁదోఁచినవో వారివారివచనముల నిందుఁ బొందుపఱచి క్రమముగా విమర్శించుచున్నవారము. బందరు జాతీయకళాశాలాసంస్కృతోపాధ్యాయులుగానుండి ప్రస్తుతము కీర్తిశేషులైయున్న విద్వాన్ పెద్దింటి నరసింహాచార్యులుగారు, ఆంధ్రభారతియను మాసపత్రికారాజమున రజస్వలావివాహముగూర్చి యొకదీర్ఘవ్యాసమును వ్రాయుచు నందు వారు కొంత యుక్తివాదమును నెక్కించియున్నారు. ఆవాదమునె పలువురు వాదించుచుందురు. వారు తమ యుక్తివాదమునకు ముఖబలముగాఁ బరాశరస్మృతిలోని "అష్టవర్షా భవేద్గౌరీ, నవవర్షాతు రోహిణీ, దశవర్షా భవేత్కన్యా, అతఊర్ధ్వం రజస్వలా" యను వచనము నుగ్రహించి [illegible] మొదటివాక్యము నుమాత్రము గ్రహించి యందు "గౌరీ" యనుశబ్దమునకు మాఱుగ "కన్యా" యనుశబ్దమును జేర్చి దానికిట్లు వ్యాఖ్యానముఁజేయఁగడంగిరి. "అష్టవర్షా భవేత్కన్యా" పదిగాని [illegible] పడుచుకన్యయగుచున్నది అని యర్థము వ్రాయుచు [illegible] "అష్టవర్షా" యను నెనిమిదేండ్లదని చెప్పవలయునుగాని పదియాఱేండ్లపడుచని యెట్లర్థము చేయునగునని ప్రశ్నించుచు రాయ

నిశంకించుకొని దానికిసమాధానము సంస్కృతవ్యాకరణమందు నేకశేషవృత్తియనునది యొకటి కలదనియు దానింబట్టి మన మెన్నిశబ్దములను బెట్టుకొనినను వృత్తియం దొకటి మాత్రమె మిగులును గాన "అష్టవర్షా,, యనుపదమునకు విగ్రహ మిట్లు గావింపవలెను. అష్టౌ అష్టౌ వర్షాణి యస్యాస్స్యా అష్టవర్షా, అష్ట యనుపదము రెండుసారులు పెట్టుకొని వృత్తిఁజేసినపుడు "అష్ట,, యను నొకపదముమాత్రమే మిగులును గాని రెండుసారులు పెట్టుకొనినందున నాపదమునకుఁ బదియాఱను నర్థము చెప్పవచ్చునని యుఁ జెప్పి "యష్టవర్షా,, యనఁగాఁ బదియాఱేండ్లపడుచని యర్థమును జెప్పి యున్నవారు. ఏకశేషము ద్వంద్వాపవాదము యైయున్నది. ఏకాది నవాంతసంఖ్యా వాచకపదములకు ద్వంద్వసమాసము తటస్థింపదు, ద్వంద్వసమాసము నామములకు మాత్రమె వచ్చును. అదెట్లన? రాముఁడను నామముకలవారు నూర్వురు కలరని తలంచుకొందము. అపుడా నూర్వురనామములను "రామః, రామః,, యని వరుసగాఁ బెట్టుకొనుచుఁబోయి చివరకు వానికిద్వంద్వసమాసముఁజేయఁగా నపు డేకశేషవృత్తి వచ్చి "రామాః,, యను నొకపదమునుమాత్రమే మిగులును. అట్లొకటిమిగిలినను దానికి నూర్వురు రాములను నర్థము చెప్పఁదగును. ఇట "అష్ట,, యనుపదము సంఖ్యావాచకము. ఈపదమును వినినతోడనే యిది యెనిమిదిపదార్థములఁ దెల్పుచున్నదను వ్యక్తి కలుగును. దీనికి ద్వంద్వసమాసము రాదు అదిలేనప్పు డేకశేషవృత్తి రానేరదు. కావుననే కవికులప్రహర్షుఁడగు శ్రీహర్షమహాకవి తననైషధమున "నవద్వయద్వీపపృథగ్జయశ్రియాం,, అని వ్రాసియున్నాఁడు. "నవద్వీపపృథగ్జయశ్రియాం,, అని వ్రాయలేదు. కారణమేమి? "నవ" యనుశబ్దమున కేకశేషవృత్తిరాకుండుటచేతనే "ద్వయ,, శబ్దమునుపయోగించి "నవద్వయద్వీప,, యని వాడియున్నాఁడు- లేకున్న [illegible] పదదోషము సంభవింపదా! కాన "అష్టవర్షా" యను పదమున కేకశేషవృత్తి చెప్పుట శాస్త్రవిరుద్ధమని తేలినది. [illegible]దియునిమిత్తము వారిచెప్పినట్లంగీకరించినను "అష్టవర్షా,, యనుపదమునకు విగ్రహము. "అష్టౌ అష్టౌ,, యని రెండుసారులుమాత్రమే పెట్టుకొని యేల యేకశేషవృత్తిఁ జేయనేల? నాలుగష్టయు కన్యకకుఁ బదియాఱేండ్లు వివాహము చేయవలయునని యుండుటం బట్టి కాదా! అటులైన మఱియొకసంస్కారిగారు, ఈ "యష్ట" యనుపదమును బంద్రెండుసారులు పెట్టుకొని యేకశేషవృత్తిని జేసి "అష్టవర్షాభవేత్కన్యా,, అనఁగాఁ దొంబదియాఱేండ్ల కన్యకయను నర్థము వచ్చును కానఁ దొంబదియాఱేండ్లపడుచునకే వివాహము గావింపవలెను, అని వాదింప మొదలిడును. ఇదేమి! తొంబదియాఱేండ్లవృద్ధస్త్రీకిఁ

గన్యాశబ్దమువాడవచ్చునా యని మన మాసంస్కారితోఁ బోరాడఁబోతిమా వారు వెంటనె పరాశరమాధవీయము 112వపుటలో శ్రీమాధవాచార్యులవారు చెప్పిన "శాస్త్రేషు బహవః కన్యాశబ్దాః అనుగృహీతాః భవంతి, తథా చానుశాసనికే [illegible]పాఖ్యానే వృద్ధస్త్రియాం ప్రయుక్తః" అనియును "శల్యపర్వణ్యపి వృద్ధస్త్రియాం నారదేన ప్రయుక్తః, అనియును వ్రాసియున్నారు. కాన వృద్ధస్త్రీయందుఁ గన్యాశబ్దము బాహాటముగా వాడఁబడియున్నది. కాఁబట్టి తొంబదియేండ్లవయసుకే వివాహముచేయవలయునని పట్టుఁబట్టుదురు. మొండికివేసి మనమాపుడు [illegible] వినకుంటిమా ఛీ, నీతిలేనిపుంతలారా! ద్విపాదపశువులారా! మాటిమాటికి "ఋషిప్రోక్తబ్రాహ్మణులుకండని" యుపదేశింతురు. అప్పటికి విన్నవెతిమా [illegible] "[illegible]శాస్త్రిసు" అని "వృద్ధస్త్రీవివాహము" అను గ్రంథమును ప్రకటించి [illegible] వెంటనె "వృద్ధస్త్రీవివాహశాసనము" [illegible] "ఘము" [illegible]. అప్పుడు మనము, బలబలమొత్తుకొనుచు మనప్రభుత్వమువారికి మొరలిడుకొనుచున్నప్పుడు. [illegible] మాటలకేమికాని మనము ప్రకృతమునకుఁ బోదము. మునుపటివలెనె చెప్పినట్లుగ మన యాచార్యులవారు "అష్టవర్షాభవేత్కన్యా" అను పాదమునకుఁ బదునెనిమిదేండ్లవయసుచని యర్థము సాధించి యాపైనే వివాహముచేయవలయునను సిద్ధాంతముచేసి యాసిద్ధాంతమును గొన్నియుక్తులతో స్థిరపఱుప మొదలిడిరి. ఆయుక్తులను జూపించి వరుసగా ఖండించెదము. మనస్మృతులలో వివాహమాడఁదగని నిషిద్ధలక్షణములుగల కన్యలనుగూర్చి తెలుపు సూత్రములందు "అనన్యపూర్వికాం కాంతాం" అని వాడియున్నారు- అనన్యపూర్వికయనఁగా దానముచేతఁగాని యుపభోగముచేతఁగాని పురుషాంతర పరిగృహీత కానిదియని యర్థము అట్టిదానిని వివాహమాడవలెనని చెప్పియున్నారు. దీనింబట్టి మనూవాక్యాదానములలో నేదానముగావింపఁబడినదైనను లేక యితరులచే భోగింపఁబడినదైననుస్త్రీవివాహయోగ్య కాదని తాత్పర్యము తేలుచున్నది అటఁగాఁ బూర్వకాలమునుండి యిప్పటివఱకును మనలోఁ గొన్నిజాతులయందు బాల్యవివాహములును,మఱికొన్నిజాతులయందు బాల్యవివాహములును, మఱికొన్నిజాతులయందు బాల్యవివాహములును రజోదర్శనానంతరవివాహములును గావింపఁబడుచుండుటచే నన్యదత్తలగునట్టిగాని యన్యోపభుక్తలగునట్టికాని కన్యలు కొందఱు సంభవింపవచ్చుననియూహించియట్టివారినివివాహమాడరాదని వచించిరనిభావము ఇట్లుండఁగా మనయాచార్యులవారుపదియేండ్లకుగానియుక్తవయస్సురాదనియునట్లువచ్చినవారిలో నొకతెమనస్సుఁబట్టలేక పురుషసాంగత్యముచేసినయెడ దానిని వివాహమాడవలదను వ్యవహారకములుగును గాని బాల్యములో పురుషసాంగత్యము సంభవింపదు. సంభవింపనియపుడు పురుషోపభుక్తయగుకన్యయను

పరిణయము గావించుకొనఁగూడదను వ్యవహారము సంభవింప నేరదు కానఁ బూర్వకాలమున యీ స్త్రీ వయసు వచ్చిన మీఁదనె కన్యలకు వివాహము చేసెడివారని నిశ్చయింపవచ్చుననియు సెలవిచ్చిరి ఇంతకంటె విరుద్ధవాదము మఱియొకటి కలదా? లేదు. లేదు. ఈ విషయమై మాధవాచార్యులవారు వ్రాసిన వాక్యము, మేమిచ్చిన యభిప్రాయమును బలపఱచుచున్నది చూడుఁడు పరాశరమాధవీయము 106 పుటను "అన్యపూర్వికామితి దానేనోపభోగేన వా పురుషాంతరసంగృహీతా" మని వ్రాయఁబడియున్నది. దీనింబట్టి యాచార్యులవారు "అన్యపూర్వా" యను పదముతోఁ బూర్వకాలమున రజస్వలావివాహములున్నవని సాధింపఁజూచుట పరిహాసపాత్రమైనదని బుద్ధిమంతులు గ్రహింపక పోరు.

ఇంతియగాక యిదివరలో మఱియొక బాధగూడ మనసోదరుల వాదమునకుఁ గలుగఁజేయుచున్నది. అదియేమన? వివాహమునకు ముందు 'అన్యపూర్విక'(అనగా ఉపభుక్త) యైన కన్యను వివాహమాడకపోవుట పూర్వమందుఁగూడఁ గలదనియు నిప్పటికాలమునను మనసోదరులుగూడ నట్టికన్యలను వివాహమాడుట కిష్టపడరనియు స్పష్టపడినది. ఈయాచారము విదేశములందుఁగూడఁ గలదని వినుచున్నారము కదా. దీనింబట్టి రజస్వలయగువఱకుఁ గన్యలకు వివాహముఁ జేయనియెడల నందఱుగాకున్నను వారిలోఁ గొందఱైనను గాముకులగుచు నాపుకొనఁజాలక యన్యపురుషులతోఁ సౌఖ్యమనుభవింతురనియు నట్టి వల్లడీయైన యెడ వారు యావజ్జీవము వివాహము లేక పురుషసౌఖ్యమును గోల్పోవుటయో, లేకున్న వ్యభిచారిణులగుటయో తటస్థింపక తప్పదనియు ధృవపడుచున్నది. ఈయాపద వారనుభవించుటకుఁ గారణమేమని తలంచవలెను? ఆకన్యలకుఁ గామోద్రేకము కలుగుటకుఁ బూర్వము వివాహము చేసి యీనాఁటికి వయసు వచ్చియున్న యీ దుష్కార్యములకుఁ బాలుపడియుండి యీయాపదను గొని తెచ్చుకొనుచుండిరా? తెచ్చుకొనిరి. అటులైన నీయాపదకుఁ గారకులు రజస్వలయగుటకుముందు వివాహము చేయని తలిదండ్రులనుటకు సందియము కలదా? లేదు. కాన అన్యపూర్వికను వివాహము చేసికొనఁగూడదను నిషేధవాక్యము బాల్యవివాహములను బలపఱచు సాధనముగాను రజోదర్శనానంతర వివాహములనర్థదాయకములని బోధించు సాధనముగాను నున్నదని యీ విమర్శవలన విశదమగుచున్నది. ఈ విమర్శనసారమేమన? రజస్వలయగువఱకుఁ గన్యలకు వివాహముఁ జేయనియెడ వారిలోఁ గొందఱు కాకున్నను గొందఱైనను బురుషసాంగత్యముఁ జేసి యది వెల్లడియైన వారలు చెడుట నిశ్చయము కావునను, ఆకన్యలలో నేకన్య యీదుష్కార్యమునకుఁ జొరఁబడునో తెలియదు కావునను, కన్యలందఱికిని బాల్యమునందె వివాహము చేయుటవలన వారికట్టి యాపదలు ఘటింపవు కావునను, మానవజాతికంతకును బాల్యవివాహములే యుచితములని తేలినది.

శ్రీ కృష్ణరాయ గ్రంధమాల.

(గంపలగూడెము.)

ప్రతిష్ఠాపకులు: శ్రీ కె. వి. కృష్ణారావు బహద్దరువారు.

సంపాదకులు:—

శతావధానులు. శేషాద్రిరమణకవులు

1916

శ్రీ కృష్ణరాయ గ్రంథమాల.

ఇది. కవిసార్వభౌముఁడును, రాజవతంసుఁడు, నగు శ్రీకృష్ణ వరాయలజ్ఞాపకార్థమై, గంపలగూడెము. కుమారరాజావారగు శ్రీ కె. వి. కృష్ణారావు బహద్దరువారిచే, స్థాపింపఁబడినది. శ్రీకుమారరాజాగారు. రసజ్ఞులే కాక. సుప్రసిద్ధకవులగుటచే, విమర్శనబుద్ధితో, వర్తమాన, కాలమందలి గ్రంథమాలలొనరింపని, భాషోపకార కార్యంబులన్నింటిఁ దిలకించి, అట్టిలోపముం దీర్చుటకును, అభినవకృష్ణరాయ బిరుదాంకము సార్థకమొనరించుకొనుటకును, దీనిని బ్రతిష్ఠించిరి ఇందు సంవత్సరమునకు, నాలుగు, ఉత్తమగ్రంథములు, వెలువడును, ఈ గ్రంథమాలలోని ప్రతిపుస్తకము, భాషాసేవకుపరించునని, వేరేచెప్పనక్కరలేకయే, ముందుముందు పాఠకులు గ్రహింపగలరు. ప్రతిసంవత్సరము, ప్రకటించునాలుగు గ్రంథములలో, ఒకనాటకము. ఒక ప్రాచీనప్రబంధము (అముద్రితము) ఒకనవల ఒకవిమర్శనము(లేక దేశచరిత్రము). ప్రచురింపఁబడును. గ్రంథమాలలేఖకులు సమర్థులగుటచేతను. సంపాదకులు భాషాభిమానులగుటచేతను. ఇందనుపయోగమైన పొత్తము ప్రకటింపఁబడదు. సంవత్సరమునకు వలయునుద్గ్రంథములు, స్వీకరింపఁబడినవి. గ్రంథమాలా ప్రతిష్ఠాపకులు. స్వార్థత్యాగమొనర్చి, ఆంధ్రవాఙ్మయమునకిట్టి గ్రంథమాల లేదనిపింపవలెనని సిద్ధసంకల్పులై యున్నారు. శ్రీరాజావారి గ్రంథములుగూడ నియమానుసారముగ, నిందే ప్రచురింపఁబడును ఈగ్రంథమాల కనుబంధముగ, కృష్ణరాయ పుస్తక భాండాగారము. అనుపేరనొక లైబ్రరిని శ్రీరాజాగారు ప్రతిష్ఠించిరి. గ్రంథకర్తలు, తమపుస్తకములను బంపినయెడల విమర్శించి అభిప్రాయమొసంగుటయేగాక, అనుబంధ గ్రంథములలోఁగూడఁ బ్రకటింపఁబడును.——

గ్రంథమాల నియమములు.

1. ప్రవేశరుసుము లేదు. మా గ్రంథములన్నియుఁ గొనువారు శాశ్వతచందాదారులు. ఇందు ప్రచురింపఁబడు గ్రంథములన్నియు నంచెకూలితో సహా 100 పుటలకు 0-6-0 చొప్పున శాశ్వతచందాదారులకును. ఇతరులకు 100 పుటలకు 0-8-0 వా॥ (అంచెకూలిగాక) ఒసంగఁబడును.

2 చందాదారులకు అనుబంధ గ్రంథములన్నియు, నుచితముగ నొసంగబడును. ఇతరులకు సరియైనవిలువ. విధింపఁబడును. మా ప్రచురణములలో నెంతగొప్పపుస్తకమైనను రు1-0-0 వెలకు మించియుండదు.

3. సంవత్సరమునకొక, అముద్రిత ప్రాచీన ప్రబంధము. ప్రచురింపఁబడును (చక్కనికూర్పుతోడను. విపులమగు. పీఠికతోడను. కఠినపదములకు టిప్పణములతోడను. అద్వితీయముగ ప్రబంధముండును.)

4. గ్రంథమాలకు రాబడి, యెక్కువైనకొలది, గ్రంథములకు విలువతగ్గింపబడును. గ్రంథమాలవలనవచ్చు నాదాయము, భాషకొరకు. వెచ్చింపబడును. చందాదారులసఖ్య యెక్కువైనయెడల, మాసమునకొక, అనుబంధగ్రంథ మొసంగ బడును.

5. సరియగు మూలధనముతో స్థాపింపబడినదిగానఁ ఈ గ్రంథమాలశాశ్వతముగ నుండగలదు

ప్రచురణగ్రంథములు.

1. పాదుషాపరాభవముచరిత్రనాటకము

గ్రంథమాల ప్రతిష్ఠాపకులగు, శ్రీకృష్ణారావు బహద్దరుగారిచే రచియింపబడినది. కథ, విమలాదేవి. రాజసింహులవివాహము, చందాదారులకు పోస్టేజితో 0-9-0, ఇతరులకు పోస్టేజిగాక రు0-12-0. 1916 మార్చి మొదటి తేదీని ప్రచురింపబడును,

2. సత్యభామాపరిణయము (ప్రాచీనప్రబంధము) ఈప్రబంధ రాజమును ఆంధ్రప్రపంచము, ఇంతవరకు ఎరుగదు రమారమి. 300 సంవత్సరములక్రింద, పట్టాభిరామా మాత్యకవిచే రచియింపబడినది ధారాశైలి, శ్లాఘనీయము భాషాసతికి ప్రబంధము! అమూల్యభూషణమనవచ్చును జూ౯ నెలలో ప్రచురింపబడును.

3. స్వర్ణమేఖల, నవల(శ్రీకృష్ణరాయలవివాహకథ) ఈనవలలో, కాల్పనికశక్తియు, మేధాశక్తియు, గ్రంధకర్తలచే చక్కగ వినియోగింపబడినది, రచనచూడదగినది గ్రంధకర్తలు శేషాద్రిరమణకవులు, సెప్టెంబరు నెలలో ప్రచురింపబడును.

4. ఆంధ్రకవితాసర్వస్వము! విమర్శనము.

ఆంధ్రభాషను, ఆంధ్రకావ్యములను గూర్చిన అమూల్యమగు విమర్శనము భాషాభిమానులు చూడదగినది, డిసెంబరు నెలలో ప్రచురింపబడును.

— చందానియమములు —

అభిమానులు. సం॥ రు6-0-0

పోషకులు. సం॥ రు12-0-0

రాజపోషకుల చందావారి

యనుగ్రహాధీనము.

చిరునామా:—

శ్రీకృష్ణరాయ గ్రంధమాలా సంపాదకులు.

గంపలగూడెము.

తిరువూరు తాలూకా

కృష్ణాజిల్లా.

N. B :—మాగ్రంథమాలలోని నాటకములు, నవలలు సాధ్యమైనంతవఱకు మనదేశచరిత్రల ననుసరించియుండును.

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

ప్రధానపోషకులు

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు

2. రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహదరు కుమార జమీందారుగారు, గంపలగూడెం.

సహాయులు

5 తుమురుకోటి నరసింహారావుగారు, తిరుగనలగిరి.

16 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు నర్సారావుపేట

17 ఉరుమళ్ళ గోపాలరావుగారు, కరణం, అమీదీపురం

18 ఉల్లగంటి వీరరాఘవరావుగారు, ముక్తాదారు, ఆనేపురం

19 శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు తహశీల్దారు-జగిత్యాల

20 సారుంట శంకరరావు దేశపాండ్యాగారు-జగిత్యాల

21 పట్ట్వర్ధనం సీతారామరావుగారు-వకీల్-కంభంమెట్టు

22 మల్లాది కామయ్యగారు, చింతపల్లిదొరసానివారి సంస్థానం మేనేజరు, గుంటూరు.

23 శివపురపు వీరభద్రపాకయాజిగారు, సికిందాబాదా

24 చివుకుల అప్పయ్యశాస్త్రిగారు, సికింద్రాబాదా

ఈనెల సొమ్ముచెల్లించిన చందాదారులు

1 వెల్లంకి సీతారామబ్రహ్మశాస్త్రిగారు, గుంటూరు.

2 తురుమెళ్ల హనుమంతరావుగారు, కలెక్టరాఫీసుక్లర్కు, గుంటూరు.

3 వే[illegible]మువారి ఆంజనేయశాస్త్రిగారు, నర్సారావుపేట.

4 పుల్గూరి సీతారాములుగారు, రంగశాయిపేట.

5 యన్ శ్రీనివాసరావుగారు-గుమాస్తా, గుంటూరు.

6 భీమరాజు లక్ష్మీనారాయణరావుగారు-ప్లీడరు, వంగవోలు.

7 పెద్దిభట్ల పెదనాగేశ్వరరావుగారు, తహశీల్దారు.

అభినవసరస్వతి

పత్రికాధిపతి జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక—ఇందుఁ బ్రాచీననవీనాంధ్ర ప్రబంధములును, నాటకములును, విమర్శనములును, విద్యావిషయిక మతవిషయిక వ్యాసములును, బ్రకటింపఁబడును. ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలిక వ్యాసములవలనఁగలుగు నానందముగాఁక చందాదారులకు 2-3 అపూర్వగ్రంథములు లభించును. చందా సంవత్సరమునకు రు 2-0-0

ఈకార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	అశ్వయాచార్యవిజయము	...	...	0.4-0
2	కరిణీకోద్ధారిణి (పూరేవీరభద్రకవి)	...	...	0-4-0
3	వాసంతికా పరిణయము	... }	...	0-4-0
4	కంసవధము	} ఇవి రెండునాటకములు	...	0-8-0
5	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		...	ι 4-0
6	విరూపాక్షపీఠగురుపరంపర	...	...	0-2-0
7	నీతిగీతులు (సుమతి శతకమునకు సంస్కృతము)		...	0-2-0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		...	0-2-0
9	విగ్రహారాధనఖండనఖండనము.	...	...	0-4-0
10	చిత్తూరిజిల్లా తీర్పువిమర్శనము (పత్రికాధిపతి)		...	0-4-0
11	సంగదోషము (సంగదోషముచేఁబట్టుదలవదలనిరోగుల చరిత్రదెలుపు నొకచిన్న పద్యరూపముగుకథ	} ...		0-8-0
12	వీరభాగవతము (ముదిగొండ వీరభద్రకవి)		...	1-4-0
13	పులిందావివాహము (పత్రికాధిపతి)		...	0-4-0
14	గురిగింజ, వత్సలనీతిశతకము, న్యాసనిష్కాసనము, పిష్టపేషణము			0-2-0
15	శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి)		...	0-4-0
16	లక్ష్మీవిలాసము (రాయసము వెంకటపతి)		...	0-4-0
17	నర్సారావుపేట శతావధానము (తిరుపతివేంకటీయము)		...	0-8-0
18	పణ్యంపుణ్యం	,,	...	0-2- 0
19	పశ్యశబ్దవిచారము	,,	...	0-2-0
20	పురశ్చరణము	,,	...	0-2-0

అభినవసరస్వతికార్యస్థానము

జానపాడు, పిడుగురాళ్ళపోష్టు, గుంటూరుజిల్లా.